
మహాభారతం

విచారణ

ఆంధ్ర మహాభారత పురాణం


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన అర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **మోహన్ పబ్లికేషన్స్** వారి వెబ్ సైట్: http://www.mohanpublications.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) అర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com.

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:

http://www.mohanpublications.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఆంధ్రమహాభారతపూరణము

వ్యాసములు, కథలు

రచయిత

పోలూరి హనుమజ్జానకీరామశర్మ B.A. [Hons]

(Retd. Head of the Telugu Department,
V. R. College, Nellore)

విమలానందభారతి పత్రిక
నుండి ఉద్ధృతము
(ప్రథమముద్రణ—250 ప్రతులు)

1988 : నవంబరు విభవ : కార్తి...

గ్రంథాంకిత పూజ్య దంపతీ

పరిచయము

మా తండ్రిగారు పోలూరు వేంకటనారాయణరావుగారు. వారికి మా తల్లియగు వేంకటనరసమ్మ గారియందు దుర్మతినామ సంవత్సర జ్యేష్ఠ శుద్ధ అష్టమీ సోమవారము, క్రీ.శ.13.6.1921 తేది మా అక్కగారు హనుమత్ శేషమ్మగారు జన్మించెను. మా తండ్రిగారు ఆమెను ఎనిమిదవ సంవత్సరమున చోరగుడి వేంకట రామారావు గారికి ఇచ్చి కన్యా వివాహమునుగావించిరి.

మా బావగారు చిలకలూరి పేట వాస్తవ్యులైన చోరగుడి సరస్వతమ్మగారు హనుమంతరావుగారు అను దంపతులకు ఏకైక సంతానము. చోరగుడివారికి సంగీతము అభిమాన విద్య. మా బావగారు కూడ ఉత్తరాది సంగీతమునందు ప్రవీణులై, వారి మేనత్త భర్తయగు కొప్పరపు సుబ్బారావు గారి ప్రేరణమున "హిజ్ మాస్టర్స్ వాయిస్ (His Master's Voice) అను కంపెనీవారి స్వరముద్రణ ప్రతులకొరకు (Gram Phone Records) కొన్ని పాటలను పాడి ప్రశస్తి నొందిరి. ఆయన ప్రభుత్వ సహకార శాఖయందు (Co-operative Department) పని చేసిరి.

1955 లో మా అక్కగారు స్వర్గస్థురాలైన తరువాత ఆయన ద్వితీయ కళత్రమును స్వీకరించిరి. ఆయన తుది దశలో, రామదాసుగా ప్రసిద్ధుండైన కంచెర్ల గోపన్నగారు భద్రాచల రామునిపై రచించిన కీర్తనములను గానము చేయుచు తన్మయత్వము నొందుచు క్రీ.శ. 27-7-1982 తేది సరసు తా గి

మా అక్కగారు చిన్నప్పుడు మనుచరిత్రాది గ్రంథములలోని పద్యములను వల్లించుటయే కాని, పాఠశాలా విద్యాభ్యాసము పొందలేదు. ఆమె ఇరువది రెండవ యేట భర్త్తయొక్క ప్రోత్సాహముతో శ్రద్ధవహించి విద్యాభ్యాసము నారంభించి 1943 అక్టోబరులో ఉభయభాషా ప్రవీణ పరీక్షకు చదువ మొదలిడెను. 1949 మార్చిలో ఉభయభాషా ప్రవీణ పరీక్ష యందు ఆమె రెండవ తరగతిలో ఉత్తీర్ణురాలయ్యెను. తరువాత సాహిత్య విమర్శ (Literary criticism) విషయముగా ప్రాచ్యభాషా ప్రవీణ (P.O.L.) పరీక్షయందు ఉత్తీర్ణురాలయ్యెను. 1953లో నెల్లూరులోని వేంకటగిరిరాజా కళాశాలయందు ఆంధ్రశాఖలో ఉపాధ్యాయినిగా (Tutor) చేరెను. "రామాయణ నాటకములు" అను విషయముపై పరిశోధన వ్యాసమును ఆంగ్లమున రచించి ఆమె 1955లో ఎమ్. ఓ. ఎల్ (Master of Oriental Learning) పట్టమును పొందెను. కాని దుర్దైవ వశమున ఆమె 28-4-1955 తేది స్వర్గస్థురాలయ్యెను.

శ్రీమతి ఊటుకూరు లక్ష్మీకాంతమ్మ గారు "ఆంధ్ర కవయిత్రులు" అను గ్రంథమున ఈమెనుగూర్చి వ్రాసియున్నారు.

ఈమెకు బాల్యమునుండియు రచనయందు ఆసక్తి కలదుగా నుండెను. ఈమె "ఊర్మిళ" యను నాటికను, కొన్ని పద్యరచనలను "గృహలక్ష్మి" యందు ప్రకటించెను. "విమల" యను చారిత్రిక నాటకము, "మేలుకొలుపు" మొదలుగా చిన్న నాటికములు ఈమె రచించెను. "శ్వేత సుందరి" అను కావ్యము అసంపూర్ణముగా నిలిచిపోయెను.

ఈమెకు హనుమనాగేశ్వరి, నగరాజకుమారి అను పుత్రికలు కలిగిరి.

తల్లిపోయిన తరువాత మా బావగారు చిన్నది హనుమనాగేశ్వరిని నెల్లూరులో "తులాభారము" నాటకకర్తగా ప్రసిద్ధులైన ముత్తరాజు సుబ్బారావుగారి మనుమడు శ్రీనివాసరావునకు ఇచ్చిరి. ఆ దంపతులు సంతానవంతులై యున్నారు. ఆయన రెండవ పుత్రికను,

నగరాజకుమారిని చి॥ కొప్పరపు రామప్రసాదునకు ఇచ్చిరి. కాని ఆమె తండ్రి జీవించియుండగానే ఆయనకు ఐదింటి [illegible] అకాలమరణము నొందెను. ఆమెకు ఇరువురు కుమారులు [illegible].

ఆయనకు ద్వితీయ కళత్రమునందు కలిగిన చి॥ సౌ॥ శేషు, చి॥ శేషగిరి సంతానవతులై యున్నారు.

పూజ్యులైన యీ దంపతులకు అల్పమైన యీ కృతి, వారు ఏ లోకమందున్నను, అనల్పమైన సంతోషమును కీర్తిని కలిగించు గాక !

నెల్లూరు,
5.12.'88.

ఇట్లు
పోలూరి హనుమజ్జానకీ రామశర్మ

పీఠిక

శ్రీ వర్ధమాన సమాజమువారి యాజమాన్యమున నెల్లూరు పురమందిరమున 1969 సంవత్సరమున జరిగిన కవిత్రయ జయంతి మహోత్సవసభలలో 15-2-1969 తేది నన్నయజయంతియందు వదాన్య శేఖరులు కీ. శే. శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు నన్ను సత్కరించిరి. ఆ సందర్భమున చి॥ P. M. గోపాలాచారి M.A. వేంకటగిరి రాజోన్నత పాఠశాల (V.R. High School) విద్యార్థులచే నాచేత రచింపఁబడిన "భువనవిజయ" మను గోష్ఠినాటకములోని యొక యంకమును ప్రదర్శింపఁ జేసెను. దానిని తిలకించుచున్న శ్రీ రామిరెడ్డిగారు, "శ్రీకృష్ణదేవరాయలకు పూర్వమే రెడ్డి రాజులు కూడ సాహిత్యమును పోషించినారుగదా!" అని సాభిప్రాయముగా నాతో అనిరి. నేను కూడ, "నిజమే. ఎఱ్ఱాప్రెగ్గడను ఆదరించి అగ్రహారము నొసంగినవారు రెడ్డిరాజులే. ఆసంవిధానమును కూడ త్వరలో నాటకముగా రూపొందింతును" అని చెప్పితిని. అట్లే కొంతకాలమునకు "ఎఱ్ఱాప్రెగ్గడ" యను గోష్ఠినాటకమును రచించితిని.

1974 ఫిబ్రవరి నెలలో ఒకనాఁడు ప్రియమిత్రులు, సాహిత్య విద్యాప్రవీణ, భాషాప్రవీణ శ్రీమాన్ కిడాంబి శ్రీనివాస రామానుజాచార్యులుగారు, M.A., వ్యాకరణ విద్యాప్రవీణ చి॥ బండి విశ్వనాథము M.A., చి॥ మాచవోలు రాజశేఖరము B.A, B.Ed., చి॥ మల్లవరపు సత్యనారాయణ B.Sc. యును మా యింటికివచ్చి యుండిరి. వారితో ప్రసంగించుచు నాటకములో కొంతభాగమును వినిపించితిని. వారు దానిని అభినందించుచు, "ఆకాలమున స్వాములవారి యొద్ద పండితులు కవులు సంస్కృతమునఁ గదా వ్యవహరించుచుండిరి. కావున ఎఱ్ఱాప్రెగ్గడ కూడ వారితో సంస్కృతముననే [illegible] మాటాడి యుండవలె" అను నభిప్రాయమును వ్యక్తమొనర్చిరి. నే నప్పుడు, "నిజమే. ఎఱ్ఱాప్రెగ్గడ స్వామివారి యొద్ద సంస్కృతముననే మాటాడియుండును. కాని తెలుఁగు నాటకమున అన్ని పాత్రలు తెలుఁగుననే మాటాడినట్లు రచింపవలయునే కాని, ఆయా పాత్రలు, భిన్నప్రాంతములవారు విదేశీయులే యైనను. [illegible] సహజములైన భాష

అలో మాట్లాడినట్లు భిన్న భాషా ప్రసంగములను ప్రవేశపెట్టినచో తెలుఁగు మాత్రమే తెలిసిన సామాజికులకు అవి అర్థము కావుగదా! బొబ్బిలి నాటకమున ఫ్రెంచివారు ఫ్రెంచి భాషలో తురుష్కులు తురుష్కభాషలో ప్రసంగించినచో ఆ ప్రసంగములు తెలుఁగువారి కెట్లు బోధపడును? అది తెలుఁగు నాటక మెట్లగును? కావున తెలుఁగు నాటకమున సంస్కృత భాషా ప్రసంగములను కూర్చుట సమంజసము కాదు. ఇంక ఆఘట్టమును విడిగా ఏకాంక రూపముగా సంస్కృతమున రచింపవచ్చును" అని చెప్పితిని.

అందులకు మిగుల సంతోషించి చి॥ బండి విశ్వనాథము, "మీరు ఆ ఏకాంక రూపకమును సంస్కృతమున ప్రధానముగా రచించుచు సాధారణ సామాజికులకు కొంత వఱకైనను బోధపడునట్లు పాత్రలలో ఒకఁడు మఱియొకనికి ఆ సంస్కృత ప్రసంగములలోని విషయము ఎప్పటికప్పుడు తెలుఁగులో చెప్పుచున్నట్లుగా కూడ రచింపుఁడు. దానిని మేము మా వేదసంస్కృతోన్నత పాఠశాలా వార్షికోత్సవములలో విద్యార్థులచేత ప్రదర్శింపఁ జేయుదు" మనెను.

తరువాత కొలఁది దినములలో ఈ రూపకమును రచించి వారి కొసంగితిని. చి॥ విశ్వనాథముతో కూడ, చి॥ రాజశేఖరము మొదలుగా ఇతరోపాధ్యాయులును విద్యార్థినీవిద్యార్థులకు దీనిని నేర్పుటలో మిగుల కృషిచేసిరి. ఈ యుద్యమమున, ప్రధానోపాధ్యాయుఁడు చి॥ K.V. రమణయ్య M.A., B.Ed. కూడ ఉపాధ్యాయులను విద్యార్థులను మిగుల ప్రోత్సహించెను. 30-3-1974 శనివారము సాయంకాలము శ్రీ మద్దాలి మల్లికార్జునరావు B.Com., L.L.B. గారి యధ్యక్షతయందు జరిగిన వార్షికోత్సవమునందు ఈ రూపకమును విద్యార్థినీవిద్యార్థులు చక్కఁగా ప్రదర్శించిరి.

దీనికి మూలమైన "ఎఱ్ఱాప్రెగ్గడ" నాటకము "విమలానంద భారతి" పత్రికయందు ధారావాహికముగా ప్రకటింపఁబడి 1977 లోనే ప్రకాశనము నొందినను, ఈ యేకాంక రూపకమును ముద్రించి ప్రకటించు యత్నము చాలకాలముగా జరుగలేదు. కిందటి సంవత్సరము దీనినిగూర్చి "విమలానంద భారతి" పత్రికా సంపాదకులు (పరమహంస పరివ్రాజకాచార్యవర్య శ్రీ శ్రీ శ్రీ రామానంద భారతీస్వామివారితో పూర్వాశ్రమమున శ్రీ కొరుమంచి కొండలరావుగారు B.A., B.Ed. ; ఎఱ్ఱాప్రెగ్గడ నాటకమునకు కృతికర్తలు) ప్రస్తావింపఁగా తమ పత్రికయందు ధారావాహికముగా ప్రకటించుటకు అంగీకరించిరి. వారి సౌజన్యమున ఇప్పటి కిది గ్రంథరూపమున ప్రకాశనము నొందుచున్నది.

ఈ రూపక ప్రదర్శనమున కావ్యపఠన సందర్భమునందు తాళపత్రగ్రంథముల యాకృతిలో కాగితముల పుస్తకమును తయారుచేసి పాత్రధారులు ఆ గ్రంథమును చూచుచు కావ్యపఠనము గావింపవలయును.

ఈ యేకాంకరూపకము రూపొందుటకు ప్రకాశనము నొందుటకు కారకులైన పెద్దలకు నమస్కరించుచు ఆయుష్మంతులను ఆశీర్వదించుచున్నాను.

ఇది ఆకృతిచేత చాల చిన్నదిగా నుండుటవలన, ఇదివరల ప్రకటింపబడిన "గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యమ్". "ఆలోచింపదగిన కొన్ని విషయములు" అను వ్యాసములను ఇతర కథలను చేర్చితిని.

నెల్లూరు
విభవ చైత్రశుద్ధ షష్ఠీ సౌమ్య
వారము, 23-3-1988.

సుధీవిధేయుడు
పోలూరి హనుమజ్జానకీ రామశర్మ

—*-*-*—

విషయసూచిక

....

—తప్పొప్పుల పట్టిక—

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
4	28	కంత్వేర	కంతేశ్వర
5	2	క్ంతేశ్వరి	కంతేశ్వర
	3	వారికి	దానికి
6	26	పర్వృ..తృతీయే	పర్వా..తృతీయే
8	4	పతిత్ణ	పతిత్వా
		శ్రోత్ణ	శ్రోత్వా
	5	రూ ష్పై	రూపై
	12	పై మనన్య	పైమనస్య
	14	దైను	దైన
	24	అవహితా(	అవహితాః
9	1	పురాణము	పూరణము
	3	దేవీ	దేవీం
	5	సెప్పేద	సెప్పేద
		దొల్ల	దొల్లి
	6	తార్యుండును	తార్క్ష్యుండను
	7	యడగె	యడిగె
	12	నపర	నప్పర
	22	సౌఖ్యా	సౌఖ్య
10	4	లాలరన్	లారన్
	7	వడుయు	వడయు
	8	లొక	లోక
	11	యాగ్ని	యగ్ని
		బ్రిభవింతు	నముభవింతు
	13	నీనవ	నవవ
	18	క్ష్యుండు	ర్క్ష్యుండు
	21	శ్రుత	శ్రుతి
	28	చంద్రకేతి	చంద్రికేతి
	29	దేవ....చంద్ర	రేవ...చంద్రి
	31	వదమ్ తాథై	పదమ్ తథై
11	1	శబ్ద్యేపి న్ప్ర	శబ్దోఽపి గ్ప్ర
	2,4	భట్టై	(13పు 14) భట్టై
	3	ముక్తై	ముక్తా
	13	[illegible]	[illegible]

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
	19	మిరేల	మీరేల
	21	వ్రయుక్త మవ్య	ప్రయుక్త మప్య
	23	చహా	బహా
	24	డువ్య	డన్య
	25	యశశ్మ..రాజిత్	యశశ్య..రాజిత
	27	కలిః	కవిః
	28	తధైవ	తథైవ
	29	పార్యాయః	పార్యాదయః
		ఏవ్య..జొత్సా ౨	ఏవ..జ్యోత్సా ౨
11, 12	పుటలలో	ఎర్రన	ఎఱ్ఱన
12	8	పేయ	వేయు
	10	తావీత్	తావత్
		సుష్టు	సుష్ఠు
	11	గ్రంధా	గ్రంథా
		ర్ణవపతీయ	ర్ణనమతీవ
	13	కర్తృమివ	కర్తృకమివ
	17	విద్వరోచ్ఛ	విద్వదోచ్ఛ
	25	తథైన	తథైవ
13	11	శిఖండ	శిఖాంత
	17	విత్ర	చిత్ర
14	6	ప్రావృబ్పయో	ప్రావృట్పయో
	19	పేష్ణ	పేష్ట
15. 16	పుటలలో	ఎఱ్రన	ఎఱ్ఱన
16	21	పంనమా	పంచమా
1	14	లిగి	కలిగి
10	30	వర్ణింప	వరింప
4	9	పాలయిత్వా	పాలయిత్వా
	27	కొలకుమగ్ర	కొల కగ్ర
8	17	లల్లో	కాలల్లో
12	26	పీడితుండును	పీడితుండను
21	9	మధ్య	మప్య
23	11	త్రిపు	త్రిపుర

ఆంధ్ర మహాభారత పూరణము

రచయిత:-పోలూరి హనుమజ్జానకీరామశర్మ. B. A. Hens

నాంది

సూత్ర: (ప్రవేశించి)

శ్రీ విత్య లైనమూల
స్థానేశ్వరరంగనాథ దైవతవర్యుల్
మానితముగ మీ కిత్తురు
నానారస పూర్ణతాభినంద్య శుభంబుల్॥

(సభ్యులపై పుష్పములు చల్లి)

విక్రమసింహపురీ సంస్కృతోన్నత పాఠశాలా వార్షికోత్సవ సమాగతులైన సహృదయమహాశయులకు మీ కెల్లరకును నమస్కరించుచున్నాను (నమస్కరించును)

నటుడు(ప్రవేశించి) బావా! బావా! పెండ్లి అంట కదా

సూ॥ (నవ్వుచు) ఎవరికిరా!

న॥ నీకు నాకు మన కందఱకును

సూ॥ నాకు కూడనా?

న॥ ఔను

సూ॥ ఈ మాట విన్నచో మీ అక్కయ్య అప్పడాలకఱ్ఱతో నీకు తప్పక పెండ్లి చేయును.

న॥ అది కాదు బావా!

సూ॥ ఏది యౌనో చెప్పుము

న॥ మన పాఠశాలవారు వార్షికోత్సవములో సరిక్రొత్తయైననాటకమును ప్రదర్శింపుమనిమన సమాజమునకు ఆదేశించినారంటకదా.

సూ॥ ఔను అదియా పెండ్లి

న॥ సరే కాని; వీరికి కూడ ఈ క్రొత్త పిచ్చియేమి?

సూ॥ క్రొత్తపిచ్చి కాదురా! క్రొత్తదనము కొఱకుంబిచ్చి, క్రొత్తదనపుం బిచ్చి

న॥ మీ పండితులతో వచ్చిన చావే యిది. మాటమాటకు వ్యాకరణమే

[illegible] నాటి మాటికి దువ్వుచునే యుందురే

న॥ అబ్బ! అది పోనియవయ్యా! దుంపత్రెంచుచున్నావు.ఇంతకును ఈ నాటకములో క్రొత్తదన మేమిటి?

సూ॥ పూర్వనాటకములతో పోలికయే లేకుండుట

న॥ అనగా. నాయికానాయకులు

సూ॥ ఉండరు

న॥ శృంగారము

సూ॥ ఉండదు

న॥ ఒక్క మధురగీతమైన

సూ॥ ఉండదు

న॥ పోనీ ఒక్క క్షత్రియుద్ధమైన

సూ॥ ఉండదు

న॥ శృంగారము లేదు. వీరము లేదు. మరి ఏమున్నదయ్యా!

సూ॥ సాహిత్యగోష్ఠి యుండును

న॥ (ఆశ్చర్యముతో) సాహిత్యగోష్ఠియా? దానితో ఒక నాటకమా?

సూ॥ ఔనురా!ఏల యుండరాదు? భువనవిజయము చూచితివి కదా! అది బాగుండ లేదా?

న॥ ఓహో!అటువంటి నాటకమా! ఇప్పుడు జ్ఞప్తికి వచ్చినదిలే! దానిని రచించిన పోలూరి హనుమజ్జానకీరామశర్మగారే!"ఎఱ్ఱాప్రెగడను"గూర్చి నాటకము వ్రాసినారని వినినాను.

సూ॥ అదే మన మిప్పుడు వేయుచున్నది

న॥ అమ్మ బాబోయి అంత నాటకమే

సూ॥ భయపడకుము. నాటక మంతయు కాదు.

న॥ అందులో ఒక యంకమా

సూ: అంకము కూడ కాదు.

న: నాటకము కాక, అంకమును కాక ఇంకేమి వేయుదుము.

సూ: ఆ నాటకములో ప్రథమాంకమున ఒక సన్నివేశములో ఎఱ్ఱనగారు స్వాముల వారితో పండితులతో మాటాడుదురు. ఆ సన్నివేశమును మనవారు కోరగా ఆ కవి గారే ఒక చిన్న రూపకముగా రూపొందించినారు.

న॥ అలాగా! అటులైనచో మన దుంప త్రెంచి వారు సంస్కృతమున మాటాడిగ

వ: అట్లయినచో బావా ఇది నిజముగా అపూర్వమైననాటకమే

సూ॥ ఎందువలన?

వ: పూర్వనాటకములలో పాత్రధారులు మాత్రమే నటించు చుండిరి. ఇందు శ్రోతలు కూడ నటించ వలసి యుండును.

సూ॥ అదేమి అట్లందువు

వ: ఈ ప్రదర్శనకు పండితులు తప్ప సాధారణప్రజలు రారా?

సూ: వార్షికోత్సవము కదా! ఆబాలగోపాలముగా అందఱును వత్తురు.

వ; అట్లయినచో నాటకము సంస్కృతములో జరుగుచుండఁగా ఆ భాష తెలియని సామాజికులు ఏమి చేయవలె? ప్రక్కవారిని చూచువాఁడు ఇకిలించినచో ఇకిలించుచు సకిలించినచో సకిలించుచు ఏమియును అర్థము గాకపోయినను ఏమో అర్థమైనట్లు నటింపవలసి యుండును.

సూ: ఓరీ! నీ కున్న మాత్రము తెలివి మాకును కలదులే. అనువాదము కూడ రూపకమునందే సమకూర్పఁబడి యున్నది.

వ: అది ఎట్లు కూర్పఁబడినది? చిత్రముగ నున్నదే (తెరలో శబ్దము) (కుడివైపు చూచి)ఆ వచ్చుచున్నవారెవరు?

సూ: (పరికించి చూచి) ముందు వచ్చుచున్న వాఁడు నరసయ్య శాస్త్రి. వాని వెనుకనే కొంచెము దూరములో వచ్చుచున్న వాఁడు గోపన్న. వారిరువురు ఎఱ్ఱన్నగారి శిష్యులు. గుడ్లూరులో నీలకంఠేశ్వరాలయమునొద్దకు పోవుచున్నారు. మనముకూడ పోదము పద.

(ఎడమవైపుగ నిష్క్రమింతురు)

ఇది ప్రస్తావన

[కుడివైపునుండి నరసయ్య, వాని వెనుక గోవన్న ప్రవేశింతురు]

గో: నరసయ్యా!

నర: (వెనుదిరిగి)నీవా! గోవన్నా!ఇంత ఆలస్యమైన దేమి?

గో; పొలము పనులు గదా. క్షణము తీరుట లేదు. ఇప్పుడే పాటిచేనినుండి వరుగు పెట్టినట్లుగా వచ్చుచున్నాను. గురువుగారు ఎక్కడ నున్నారు?

నర: వారు సాయంసవనకృత్యములను దీర్చి స్వాములవారియొద్దకు వెళ్ళినారు.

గో: మరి నీవును ఇప్పుడే వచ్చుచున్నావా?

నర: లేదు నేను గురువుగారితోనే బయలు దేరితిని. వారు ఆలయము వొద్దకే

... గచించి?

దానిని తీసికొని వచ్చుచున్నాను (తాళపత్రగ్రంథమును చూపును)

గో: అట్లయినచో గురువుగారు స్వాములవారితో ఈ పూరణమును గూర్చి ప్రస్తా వింతు రన్నమాట.

నర॥ ఔను వారికి ఆ పద్యములను వినిపించి పండితుల యనుమతితో స్వాములవారి యాశీస్సులను పొంది పూరణమును పూర్తి చేయవలయు నని తలంచుచున్నారు.

గో॥ మంచిదే! జనము చాలమంది లోపల చేరినట్లున్నారే.

నర: ఔను. నిన్న సాయంకాలము గురువుగారు నీలకంఠేశ్వర స్తవమును స్వాము లవారి సమక్షమున పండితులకు చదివి వినిపించినారు కదా॥ దానిపై తర్జనభర్జనలు జరుగు నని కుతూహలముతో గ్రామములోని పెద్దలందఱు చేరినారు. స్వామివారి సందర్శనముకొఱకు కూడ ప్రక్క యూళ్ళ నుండియు చాలమంది వచ్చినారు.

గోవ: సరే, మఱి ప్రసంగము సంస్కృతమున కదా జరుగును. సామాన్యులకు ఏ మర్థ మగును?

నర॥ స్వాములవారు దానికి తగిన యేర్పాట్లు చేసియే యున్నారు. వారు అనేక ప్రాంతములలో పర్యటించుచుందురు. అన్నిచోట్ల ఈ సమస్య ఉండును. వారి శిష్యు లలో ద్విభాషి చంద్రశేఖరశాస్త్రిగారు ఉన్నారు. ఆయన వారిప్రసంగములను పండితులభాషణమును ఎప్పటికప్పుడు తెలుగులో చెప్పుచుండును.

గోప: వారు మాటాడుకొనుచుండగా మధ్యలో ఈయన ఎట్లు కల్పించుకొనును.

నర: అది స్వాములవారికి పండితులకు కూడ అలవాటే అయినది. వారు రెండు మూడు వాక్యములు అయిన తరువాత నిలిపి ఆయన వంక చూతురు. వెంటనే ఆయన ఆ వాక్యములను తెనుగులో చెప్పును.

: సరే. ఇంక మనము కూడ పోదము పద

ఇది విష్కంభము

[వేదికపై ఉన్నతాసనమున స్వాములవారు ఆ సీనులై యుందురు. వారికి కుడివైపున పండితులు ఎఱ్ఱన, ఎడమవైపున కరణం కృష్ణయ్య మునసబు వేంకటరెడ్డి మొదలుగా గ్రామములోని పెద్దలు కూర్చుండి యుందురు. నరసయ్య గోపన్న ఎఱ్ఱనకు దాపున కూర్చుందురు,]

ఎఱ్ఱ॥ (చేతులు జోడించి స్వామివారితో) శ్రుతస్తావ ద్భగవత్పాదైః పండితాఖండలై స్సార్ధం నీలకంఠేశ్వరస్తవః అస్య రీతిః భవ్యేతి వా నవా భగవత్పాదేభ్యో జ్ఞాతు మిచ్ఛామి ఉక్తం ఖలు మహాకవినా కాళిదాసేన.

చంద్ర : ఎఱ్ఱన్నగారు విన్నవించుచున్నారు. పండితులతో కూడ స్వాములవారు నీలకంఠేశ్వరీ స్తవమును విన్నారు కదా. అందలి రీతి చక్కగా నున్నదా లేదా అని తెలిసికొనగోరుచున్నాను. వారికి కాళిదాస మహాకవి చెప్పినట్లు గుణదోషములను గుర్తింపఁ గలిగినసజ్జనులే కావ్యమును వినఁదగినవారు. అగ్నియందుఁ గదా బంగారము యొక్క పరిశుద్ధతగాని మాలిన్యముగాని వ్యక్తమగును.

స్వామి : కింభో రామశాస్త్రిన్ కి ముచ్యతే భవద్భిః పండితైః

రామ : సర్వేషా మస్మాకం సర్వథా అగ్రగణ్యాః ప్రభాకర భట్టారకా ఏవ గ్రంథస్య ప్రాశస్త్యం ప్రకటయన్తు

చంద్ర : ప్రభాకర భట్టారకులే గ్రంథప్రాశస్త్యమును వక్కాణింతురని రామశాస్త్రిగారనుచున్నారు.

స్వామి : బాఢమ్ ! ఉచ్యతామ్ (ప్రభాకరభట్టు వంకఁ జూచును)

ప్రభా : గ్రంథస్యశైలీ అతీవ మనోజ్ఞా ! తత్ పద్యమ్ "విను సేవించిన" ఇత్యాది అద్యాపి శ్రవణకుహరయోః గుంజాయమానో వర్తతే తత్పునః పఠ్యతామ్

చంద్ర : ఎఱ్ఱనగారి శైలి మనోహరముగా నున్నదని ప్రభాకర భట్టారకులవారు ప్రశంసించుచు "విను సేవించిన" అని మొదలగు పద్యమును మరల చదువుమనుచున్నారు.

ఎఱ్ఱ : తథైవ

మ॥ విను సేవించినఁగల్గు మానవులకున్
వీటీ వధూటీ ఝటీ
ఘనకోటీ శకటీ కటీ తట పటీ
గంధే భవాటీ పటీ
రనటీ హారిపటీ సువర్ణ మకుటీ
ప్రచ్పోటికా పేటికల్
కనదామ్నాయ మహాతురంగ శివలిం
గా ! నీలకంఠేశ్వరా"

ప్రభా : బహుమనోహరేణ ఖలు శబ్దాలంకారేణ అస్య కవివర్యస్య శైలీ విరాజతే !

స్వామి : సుష్ఠూక్తమ్.

చంద్ర : ఎఱ్ఱనగారి శైలి శబ్దాలంకారశోభితమై బహు మనోహరముగా నున్నదని ప్రభాకరులవారు ప్రశంసించుచున్నారు. స్వామివారును సంతుష్టులైనారు. ఈ శుభసమయమున ఎఱ్ఱనగారు ఒక విన్నపమును చేయఁగోరుచున్నారు.

వెంకటరెడ్డి: ఏమో అనుకున్నాము గాని ఎఱ్ఱయ్యగారు సామాన్యులు కాదయ్యా!

కృష్ణయ్య : నిజమే ! ఎవరి శక్తి యైనను నిగ్గు తేలునది పరీక్షలో నెగ్గినప్పుడే కదా !

స్వామి: (ఎఱ్ఱనతో) ఉచ్యతామ్.

ఎఱ్ఱ : ఆంధ్రభాషాయాం శ్రీ మహాభారత గ్రంథస్య అవతరణ ముద్దిశ్య కించి ద్వక్తుమిచ్ఛామి.

ప్రభా : అతి పవిత్రస్య పంచమ వేదస్య శ్రీ మహాభారతస్య పామర వ్యవహారావతరణ ముద్దిశ్య భగవత్పాదసన్నిధౌ కిమితి ప్రస్తూయతే,

స్వామి : అలమనయా శంకయా ! భగవతో బాదరాయణస్య గ్రంథః యది సమ్యక్ దేశభాషాసు అనూద్యతే తదా సామాన్య జనస్య సులభగ్రాహ్యో హి భవతి వైదికో ధర్మః ! తదుద్యమం ప్రతి అస్మాక మపి కుతూహలో వర్తతే ! తదుచ్యతాం నిశ్శంకమ్ !

చంద్ర: ఎఱ్ఱనగారు మహాభారతాంధ్రీకరణమును గూర్చి ప్రస్తావింపఁదలంచుచున్నారు. పంచమ వేదమైన మహాభారతమును పామర వ్యవహారమునకు దింపుటను గూర్చి భగవత్పాదుల సన్నిధియందు ప్రస్తావించుటేమి యని ప్రభాకరుల వారు ఆక్షేపించుచున్నారు. కాని స్వాములవారు ఆగ్రంథము చక్కఁగా దేశ భాషలలోనికి అనువదింప బడినచో సామాన్య జనులకు వైదికధర్మము అవగతమగునని ఆ ప్రయత్నమును గూర్చి తమకును కుతూహలము కలదని ఎఱ్ఱనగారిని నిస్సంకోచముగా చెప్పుమనుచున్నారు.

ఎఱ్ఱ : మహాన్ప్రసాదః ! భగవత్పాదానాం విదితచరమేవ వాగనుశాసనఇతిసుగృహీతనామధేయః కవివరేణ్యః శ్రీ నన్నయభట్టారకః వేంగి రాజ్యపరిపాలకేన వైదికధర్మాసక్త చిత్తేన రాజ రాజ నరేంద్రేణ ప్రార్థితస్సన్ భగవతో బాదరాయణస్య ధర్మతత్త్వ ప్రబోధైక తాత్పర్యంహృది నిధాయ ప్రసన్న మధురయా గంభీరయాచవాచా శ్రీ మహాభారతే ఆదిపర్వ సభాపర్వ త్వతీయే చారణ్యపర్వణి అర్థాదికంచ అనూద్య స్వర్గతోఽభవత్ !

తాత్పర్యమును లక్ష్యముగా పెట్టుకొని మహాభారతమునందు ఆది సభా పర్వములను అరణ్యపర్వమున సగమునకు పైఁగా చక్కని శైలిలో ఆంధ్రీకరించి దివంగతులైనారు.

ఎఱ్ఱ : తదను బహువర్షానంతరం కృతక్రతునా అమాత్యవర్యేణ శ్రీ తిక్కనార్యేణ విరాటపర్వప్రభృతి స్వర్గారోహణ పర్యంతో గ్రంథః రసోజ్జ్వలయా రీత్యారచిత స్సముల్లసతే ! కేనాపి వా కారణేనతేన మహాకవినా అరణ్యపర్వశేషః హరివంశశ్చనాంధ్రీకృతౌ !

చంద్ర : తరువాత చాలాకాలమునకు అమాత్యవర్యులైన శ్రీ తిక్కనసోమయాజుల వారు రసోజ్జ్వలమైన రీతిలో విరాటపర్వమునుండి స్వర్గారోహణపర్వము వఱకును రచించినారు. ఎందువల్లనో వారు అరణ్యపర్వ శేషమును హరివంశమును రచింపలేదు.

స్వామి : (ఎఱ్ఱనను చూచుచు నవ్వుచు)తౌ మహాన్తౌ కావ్యఖండౌ సంధాతుమ్ అభిలషసి కిమ్?

చంద్ర : ఆ మహాకావ్య ఖండములను సంధానింపఁగోరుచున్నావా యేమి అని స్వాములవారు అడుగుచున్నారు.

ఎఱ్ఱ : (అంజలించి) భగవత్పాదానాం ప్రసాదేన పండితాఖండలానాం ఏతేషాం ఆశీర్వాదబలేన చ తస్మిన్ కృతకృత్యో భవితుమిచ్ఛామి. అనుగృహ్ణన్తు భగవత్పాదాః మహాన్తః కవి పండితవరేణ్యాశ్చ

చంద్ర : స్వామివారి యనుగ్రహమున పండితవర్యుల యాశీర్వాద బలమున ఆ గ్రంథ సంధానమునందు కృతకృత్యుఁడను కాఁగలనని అనుగ్రహింపుడని ఎఱ్ఱనగారు వారిని ప్రార్థించుచున్నారు.

వెం॥రెడ్డి: ఇదేమిటి ? ఈయన మొదటిపాటకే వచ్చినాఁడే. అరణ్యపర్వము జోలికి పోవద్దని మన మందఱము ఎన్నోసార్లు చెప్పినాము గదా ! ఈయనకీ మంకు పట్టేమిటి ?

కృష్ణయ్య: మన మాటలు ఆయన చెవికెక్కునా ? ఉంగరాలచేతితో మొట్టినచో విన్నట్లు ఉత్త మాటలతో విందురా ! స్వామివారే ఈ తిక్క కుదుర్చగలరు.

సామి : (క్షణము మౌనము వహించి ప్రభాకరభట్టువంకఁజూచి) ఆలోచ్యతాం

ప్రభా : అస్తునామ ! అయం శేషభాగః విపశ్చిద పశ్చిమాభ్యాం మహాకవివరేణ్యాభ్యాం వినిర్మితయోః అపూర్వకావ్యకళావిశిష్టయోః మహాఖండయోః మధ్యే వర్తతే ! యది పూరణగ్రంథః కేనాపి కారణేన తాభ్యాం సర్వథాసామ్యం న భజేత తదా పరితజ్ఞానామ్ శ్రోతౄణాంచ సహృదయానాం హృదయే వైరస్యమేవ జాయేత! స్తుతిరూపైః తల్లఘు కావ్యకరణమాత్రేణ తన్మహా కావ్యఖండ సంధానకరణే అయంవా అన్యః కవీశ్వరోవా సమర్థో భవతి ఇతి నిశ్చేతుం న పారయామః !

చంద్ర : ప్రభాకరులవారు అనుచున్నారు. రామశాస్త్రిగారు అన్నట్లు నీలకంఠేశ్వర స్తోత్రము చక్కగానే యున్నది. కాని ఈ శేషభాగము మహాకవివరేణ్యులైన నన్నయ తిక్కనార్యుల మహాకావ్య ఖండముల మధ్య నున్నది. పూరణ గ్రంథము ఏ కారణముచేతనైనను ఆ కావ్యఖండములతో సకల విధముల సమానముగా ఉండకున్నచో సహృదయులకు వైమనస్యమునే కలిగించును లఘుకావ్య రచనము చక్కగా నున్నంత మాత్రమున వీరే కాదు మఱి యే కవీశ్వరుడైనను అట్టి మహాకావ్యఖండములను సౌష్ఠవముతో సంధింపగలుడని ఎట్లు చెప్పగలము ?

కృష్ణయ్య: చూడవయ్యా ! చూడు. పండితులు ఎట్లు డీకొనుచున్నారో.

వెంకటరెడ్డి : ఔను మఱి మనమంత గట్టిగా చెప్పగలమా?

ఎఱ్ఱన : భవతు ! అత్ర కించిద్వక్తు మిచ్ఛామి.

స్వామి : ఉచ్యతామ్.

ఎఱ్ఱన : యది భగవత్పాదైః అనుజ్ఞాయతే, అస్మిన్ శేషభాగే సరస్వతీ గీతాఖ్యం సందర్భమ్ మయా ఆంధ్రీకృతమ్ అద్యైవ శ్రావయామి.

స్వామి: అయం ప్రథమః కల్పః

రామశాస్త్రి: ఉచితం ఖలు రచనారంభే భగవత్యాః సరస్వత్యాః స్తుతిఃకృతా

ప్రభా : బాఢమ్ ! అవహితాః స్మః

(నరసయ్య తాళపత్రగ్రంథమును ఎఱ్ఱన కందించును)

చంద్ర: శేషభాగమున తాము రచించిన సరస్వతీగీత యను సందర్భమును విశేషపూరణమున తమకు యోగ్యత యున్నదో లేదో నిర్ణయింపుడని ఎఱ్ఱనగారు కోరుచున్నారు. స్వామివారు పండితులను అనుమతించినారు

అను పెక్కింటిని సంపాదింపఁగల నను నాత్మవిశ్వాసము అప్పుడు పుష్కలముగ నుండెను. కాని ఇప్పటి పరిస్థితి వేఱు. ఎప్పుడులేని నిర్వేద మిప్పుడు ఆయనను పూర్తిగా ఆక్రమించినది. ఇది రెండు విధములు. ఏవి మనకు సుఖసాధనములగునని ఎంతో తాపత్రయపడి సంపాదించుచున్నామో అవి వ్యర్థములని తోఁచుట మొదటిది. సుఖసాధనమునకు ప్రతిబంధకమై విజృంభించుచున్నదానిని జయింపఁ జాలకుంటిని గదా అను దైన్యము రెండవది. దానము చేసిన మఱుక్షణములో ఆయనకు ఈ లోక సామ్రాజ్యము కలవలె చెదరిపోయెను. తపస్సుచే ఆర్జించిన లోకములు చూచుచుండఁగనే దగ్ధము లయ్యెను. ఇట్టి లోకములను మరల సంపాదించినను ఎప్పటికైనను అవి నశింపక తప్పదు. దీనివలన శాశ్వతమైన సుఖములేదు అను విషయము ఆయనకు అనుభవసిద్ధమయ్యెను. "కర్మచేత సంపాదింపఁబడు లోకములు అశాశ్వతములు. అశాశ్వతములైన వానివలన శాశ్వతమైన సుఖము కలుగదు. ఇట్లు పరీక్షించి తెలిసికొని బ్రాహ్మణుఁడు నిర్వేదమును పొందును. కర్మచేత మోక్షముకలుగదు" అని శ్రుతి చెప్పినట్లుగా భార్గవుఁడు ఏలోకముల యైశ్వర్యమును ఎంతగా సంపాదించినను దానివలన శాశ్వతమైన సుఖము లేదని దృఢముగా గ్రహించెను.

అంతేకాదు పరాక్రమముచే ఈలోకమును, తపస్సుచే దేవలోకములను జయింపఁ గలిగిన తాను తనయందే విజృంభించుచున్న కోపమును జయింపలేకపోయితి నని ఆయన మొదటిసారి గ్రహించెను. దానికి లోఁబడుట వలననే ఎంతో అనర్థము సంభవించినదని ఆయన గడచిన జీవితమునంతను విమర్శించుకొని గ్రహించి పరితపింప జొచ్చెను. కార్తవీర్యుని సంహరించినప్పుడే బ్రాహ్మణునకు కోపము తగదని, క్షమయే ప్రశస్తమని తండ్రి తనకు బోధించియుండెను. కాని ఆయనయే హతుఁడైనప్పుడు ఆయన కావించిన బోధ క్రోధవేగమున కొట్టుకొనిపోయెను. పాపము సంభవించినచో యజ్ఞములచే పోఁగొట్టుకొనవచ్చును. ఎట్లయినను ఈ క్షత్రియులను నిర్మూలింపవలసినదే" అను తలంపుతో అప్పుడు ఆయన క్రోధమునకు తనపై నిరంకుశమైన యధికారము నొసంగెను. అందువలన బ్రాహ్మణునకు అయోగ్యమైన ప్రాణిహింసను ఎంతో ఆయన కావించెను. యజ్ఞములు ఆపాపమును పోఁగొట్టగలిగినను క్రోధమును కదిలింపలేక పోయినవి. ఆక్రోధము వలననే, దేవతలు మానవులు ఎంచతో చూచుచుండఁగా, శ్రీరాముని వలన ఆయనకు పరాజయము సంభవించినది. అప్పుడాయనకు తనకు నిజమైన శత్రువు తన కోపమే అని, దానిని జయించుట సులభము కాదని స్పష్టముగా గోచరించెను.

—*—*—*—

వేంకట : అబ్బ ! ప్రభాకరులవారు సామాన్యులు కారయ్యా !కాలికి తీసినచో మెడకు మెడకు తీసినచోకాలికి తగిలించుచున్నారేకానిఒక పట్టున వదలుట లేదే!

కృష్ణయ్య : పండితు లనఁగా ఏమనుకొన్నావు మఱి ! మనముందు ప్రగల్భములు పలికె నట్లా ? ఇప్పుడుగదా ఎఱ్ఱయ్యగారి పస ఏమిటో తేలవలె.

ఎఱ్ఱన:- నహుష ప్రశ్న సందర్భానంతరం ప్రసక్తం వర్షాగమం శ్రీ నన్నయభట్టారకాః ఏవం వర్ణయన్తి.

చంద్ర:- నహుషప్రశ్నల ఘట్టమునకు తరువాత వర్షాగమమును నన్నయభట్టారకుల వారు ఇట్లు వర్ణించు చున్నారు.

ఎఱ్ఱన:- చం॥ అరుదగు తత్పయోద సమయంబున నొక్కట విస్తరిల్లె నం
బరమున నంబుదధ్వనియుఁ బల్వలభూములఁ భూరి దర్దురో
త్కర రవముల్ మహీరుహ శిఖండములందు శిఖండి తాండవాం
తరమద మంజులస్వన ముదారత రమ్యములై వనంబునన్ ॥

చం॥ దళిత నవీన కందళకదంబ కదంబక కేతకీరజో
మిళిత సుగంధ బంధుర సమీరణుఁడన్ సఖుఁడూఁచు చుండఁగా
నులియుచు మొల్లగుత్తులను నుయ్యెల లొప్పఁగ నెక్కియూఁగె ను
ల్లలదళి నీకులంబు మృదులధ్వని గీతము విస్తరించుచున్ ॥ 138

కం॥ సురచాప చిత్రగగన
స్ఫురణం బురణించునట్లు భూవనిత నిరం
తర చిత్రితయై యొప్పెను
సురుచిర నవతృణ శిలీంధ్ర సుర గోపములన్ ॥ 139

వ॥ తత్సమయానంతరంబున 140

ఉ॥ భూసతికిందివంబునకుఁ బొల్పెసఁగంగ శరత్సమాగమం
బాసకల ప్రమోదకరమై విలసిల్లె మహర్షి మండలో
పాసిత రాజహంస గతి భాసిప్రసన్న సరస్వతీక మ
బ్జాసన శోభితం బగుచు నబ్జజయానముతో సమానమై ॥ 141

కం॥ [illegible] లసిత గ తారకహార పఙ్క్తులం

చం॥ స్ఫురదరుణాంశు రాగరుచిఁ బొంపిరివోయి నిరస్త నీరదా
వరణములై దళోత్కమల వైభవ జృంభణముల్లసిల్లను
ద్ధురతర హంస సారస మధువ్రత నిస్వనముల్ సెలంగఁగాఁ
గరము వెలింగె వాసర ముఖంబులు శారదవేళఁ జూడఁగన్ ॥ 143

శా॥ దానాంభః పటలంబునం బృథు పయో ధారావళిం దాల్చి గ
ర్జా నిర్ఘోషము బృంహితచ్ఛలనఁ బ్రచ్ఛాదించి ప్రావృట్పయో
దానీకంబు శరద్భయంబున నిగూఢాకారతన్ డిగ్గెనాఁ
గా నొప్పారె మదోత్కట ద్విరద సంఘంబుల్ వనాంతంబునన్॥ 144

కం॥ కల నీలకంఠ కోలా
హల లీలలు సెంచె రాజహంస కులము లం
దులకించె సప్త పర్ణా
వలి విగళిత కుసుమ కుటజ వాటికల గెడన్ ॥ 145

మ॥ అతి గాంభీర్య విభూతినేకములు కాహంకార నిశ్శేష శో
షిత పాథోధి పయస్కుఁడైన మునిపోఁ చెం బుణ్యతేజోమయా
కృతి నయ్యామ్య దిగంత వీథిఁ బ్రకట క్రీడాకళా గర్వ గ
ర్జిత మండూక కళంకితాంబు శుచితా సిద్ధి ప్రదాచార్యుఁడై ॥ 146

తే॥ విశద శారదాంబుద పరివేష్టనమునఁ
బొలుచు గగనంబు ప్రతిబింబమో యనంగ
వికచ కాశవనీ పరివేష్టనమున
నతిశయిల్లె నిర్మల కమలాకరములు 147

వ॥ అట్టి శారదాగమంబున నుత్ఫుల్ల కమల కల్హార కేసరకరాళ కలితకల్లోల మాలిని
యు ననేక మునిలోక సతత సంసేవ్య మానవిపుల పులి నోత్సంగయు నిరంతరతీర
వానీర వనకుండలీ విలసితయు నాకాశసంకాశ విశద సలిలయునైన మహాసరస్వతీనది
ననుదినస్నానపానాది విశేషంబులం బరితోషంబు నొందుచుఁ బాండునందనులమ్మరుద
భూమిం గొన్నిదినంబులు వసియించి తదనంతరంబ ధౌమ్యాది భూసురవరులు నింద్ర
సేనాదిమూలభృత్యులుఁ దోడ నడుగుదేరఁ గామ్యకవనంబునకు వచ్చియచ్చటిమును ల

స్వామి: (చిఱునవ్వుతో) ఇదానీం కిముచ్యతే భవద్భిః ? అస్మిన్ సందర్భే అస్య కవేః ఆరంభః కుతః ?

ప్రభా: క్షామ్యన్తు భగవత్పాదాః ! నన్నపార్యస్య గ్రంథః కుత్రావసితః కుతోవా అస్య కవివరేణ్యస్య ఆరంభః ఇతి నజ్ఞాయతే.

రామ: రీతిభేద లేశోఽపి నస్ఫురతి కిల। సర్వోఽపి సందర్భః ఏకకర్తృక ఏవేతి ప్రతిభాతి।

ప్రభా: నన్న పార్యస్య సర్వోఽపి సారస్వతాంశః ఏన మెఱ్ఱనార్యం సంచక్రామేతి విభావయామి.

రామ: నన్నయభట్టా రకా ఏవ స్వీయకావ్య పూరణాయ పునః ఏవం ఎఱ్ఱనార్య రూపేణ భువం అలంచక్రురితి మే ప్రతిభాతి.

స్వామి: సాధు! సాధు! సమ్యగుక్తం భవద్భ్యామ్.

ఎఱ్ఱన: ధన్యోఽస్మి.

చంద్ర: నన్నయగారి గ్రంథము ఎక్కడ ముగిసినదో ఎక్కడనుండి ఎఱ్ఱనగారు ఆరంభించిరో చెప్పుడని స్వాములవారు పండితులను ప్రశ్నించుచున్నారు. ఎక్కడను రీతిభేదము కన్పించుట లేదని సంర్భమంతయు ఏక కర్తృకమువలెనే తోచుచున్నదనియు నన్నయభట్టారకులవారి సారస్వతాంశ సర్వము ఎఱ్ఱన గారికి సంక్రమించినదని ప్రభాకరులవారు ప్రశంసించుచున్నారు. నన్నయగారే మరల ఇట్లు ఎఱ్ఱనగారుగా అవతరించిరని రామశాస్త్రిగారు పొగడుచున్నారు.

వేంకట: మొత్తముమీఁద మన యెఱ్ఱయ్యయే నెగ్గినాఁడు నాకు తెలియక అడుగుదును. మఱియింక ఈ యరణ్యపర్వము కొనసాగించినచో చెఱుపులేదా ?

కృష్ణ: స్వాములవారే ఆశీర్వదించు చుండఁగా ఇంక చెఱుపేమున్నదయ్యా ! వారు తమ తపశ్శక్తిచేత ఏదోషములైనను తొలఁగింపఁగలరు. దానికొఱకే గదా ఎఱ్ఱనగారు వారి యాశీస్సులను పొందుటకు ఇంతగా తాపత్రయపడుచున్నారు.

స్వామి: వత్స ! ఇతః పరం నిస్సంకోచం శేషగ్రంథ పూరణం కురు. పూరణానన్తరం పుస్తకమేకం అస్మత్సకాశం శ్రీశైలం ప్రేషయ. వయం తత్ర శ్రీ భ్రమరాంబా మల్లికార్జున సన్నిధౌ కంచిత్కాలం వత్స్యామః। త్వం తావదేతం శేషగ్రంథం

ఎఱ్ఱన: (అంజలితో గ్రహించి) ధన్యోఽస్మి కృత కృత్యోఽస్మి.
చంద్ర: స్వాములవారు సంతోషముతో ఎఱ్ఱనగారితో చెప్పుచున్నారు. ఇంక నీవు నిస్సంకోచముగా శేష గ్రంథమును పూర్తి చేయుము. తరువాత ఒక ప్రతిని మాకు శ్రీశైలమునకు పంపుము. మేము శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామివారి సన్నిధియందు కొంతకాలముందుము. నీవీ గ్రంథమును ఇచ్చటనే శ్రీ నీలకంఠేశ్వర స్వామివారి సన్నిధియందు ప్రవచనము గావింపుము. పరమేశ్వర ప్రసాదమున సకలాభ్యుదయములను పొందఁగలవు.
స్వామి: (గ్రామాధికారులవంకఁ జూచుచు) మహా జనాః శ్రుణ్వన్తు। అయం కవిరాజః భవద్భిః రాజేంద్ర వత్పూజ్యః। అస్య యద్యత్ అభిలషితం తత్సర్వం సప్రశ్రయం సంపాద్యతామ్। ఋషికల్పస్య అస్య మహాకవేః సపర్యన సేవ భవతాం చరితార్థతా.
వేంకట,కృష్ణయ్య:(నమస్కరించుచు) చిత్తము చిత్తము తమరాజ్ఞాపించినట్లేచేయుదుము.
కృష్ణ: ఎఱ్ఱయ్యా ! మొత్తముమీఁద మనయూరిపేరు నిలఁబెట్టినావయ్యా!
ఎఱ్ఱన: అంతయు పెద్దలయాశీర్వచనమే.
స్వామి: అయం కవివరేణ్యః సారస్వత ప్రపంచే జేగీయ మానో భూయాదితి భవన్తో మహాన్తో అనుగృహ్ణన్తు.
పండితులు: తథాస్తు.
రామశాస్త్రి: శ్లో ॥ జయతు జయతు దేవో నీలకంఠో మహేశః
జయతు గురువరేణ్యా శ్శంకర స్వామి వర్యాః।
జయతు సుకవి సమ్రా డెఱ్ఱనార్యో మహర్షిః
జయతు సతత మాంధ్ర్యాం పంనమామ్నాయ కావ్యమ్ ॥
స్వామి: సకల సన్మంగళాని భవంతు.
పండితులు: తథాస్తు.

(తెర వ్రాలును)

గోబ్రాహ్మణాధిక్యత యేల ?

"గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యమ్"

"గోవులకు బ్రాహ్మణులకు నిత్యము శుభ మగును గాక !" అని పురాణ ప్రవచనాదుల ముగింపునందు చెప్పుట అనాదిగా ఆచారముగ నున్నది. ఆంగ్ల విద్యా ప్రభావము బలిసిన తరువాత ఇటీవల ఈ సూక్తిని అనేకులు శంకింపజొచ్చిరి. "మనుష్యులలో ఎన్నో జాతులుండగా బ్రాహ్మణులకు మాత్రమే ఎల్లప్పుడు శుభము కలుగ వలయునని ఎల్లరును ఏల ప్రార్థింప వలె? ఈ బ్రాహ్మణ పక్షపాతము యుక్తము కాదు. కాబట్టి "గోమానవేభ్య శ్శుభమస్తు నిత్యమ్" అని మార్చుట మేలు" అని కొందఱు భావించిరి. "అట్లయినచో పశువులలో కూడ ఎన్నో జాతులుండగా గోవులకు మాత్రమే శుభము కలుగ వలయునని ప్రార్థించు టెందులకు? కావున, 'పశుమానవేభ్య శ్శుభ మస్తు నిత్యమ్' అని మార్చిన ఇంకను మే" అని మఱి కొందఱు తలంప వచ్చును.

మఱి యింతకాలముగా ఈ సూక్తిని ప్రవర్తింప జేయుచున్నవా రందఱు కాకపోయినను కొందరైనను బుద్ధి మంతులై యుండరా ? వారి కీశంకలు కలిగి యుండవా ? వారందఱు ప్రాయికముగా ప్రాచీనకాలమున బ్రాహ్మణులే యగుటచే, జాతి పక్షపాతమున వారు ఆసూక్తిని ప్రచార మొనర్చియుందు రని యీకాలమున కొందఱు తలంచుట సహజము. కాని ఈసూక్తిని నిరంతరము వినుచున్న బ్రాహ్మణేతరులైన పరిపాలకులు ఏల ఆక్షేపింప లేదు ? మనకున్న యింతమాత్రపు తెలివి వారికి లేదనుట వారిని అవమానించుటే యగును. కావున వా రందఱు ఈ సూక్తియందు ఏదో సామంజస్యమును గుర్తించి రనుట స్పష్టము. దానిని మనము శ్రద్ధతో ఆలోచించి గ్రహించుటయే శ్రేయస్కరము.

మనువు వేదధర్మములను సంగ్రహించి స్మృతిని రచించునప్పుడు, ఆధర్మములు భారతీయులకే గాక సకల మానవులకు శ్రేయస్సును కలిగించునని ఆరంభముననే యిట్లు స్పష్ట మొనరించెను. "ఈ దేశమునందు పుట్టిన యగ్రజన్ముని యొద్ద, పృథివి లోని సర్వ మానవులును తమ తమ నడవడికలను గూర్చి శిక్షణమును పొంద వలయును".

శ్లో ॥ ఏతద్దేశ ప్రసూతస్య సకాశా దగ్రజన్మనః ।
స్వం స్వం చరిత్రం శిక్షేరన్ పృథివ్యాం సర్వమానవాః ॥

వేదధర్మములు, మానవులకు రెండువిధముల ఉపయోగపడుచున్నవి. వేద ధర్మముల ననుసరించి యజ్ఞ యాగాదులు అనుష్ఠింపబడినచో వానివలన సువృష్టి మంచిపంట లభించి మానవులకు సుఖ శాంతులు కలుగును. యజ్ఞములు జరుగ కున్నచో వర్షములు పడవా? ఎందుకు పడవు? మనకు హితకరముగా అవి సంభవింపవు. అతివృష్టియో అనావృష్టియో సంభవించును. అంతే కాదు, కేవలము ప్రకృతిజన్యమైన వర్షము వలన లభించు నీటికి, దానివలన కలుగు పంటకు యజ్ఞానుష్ఠానము వలన కలుగు వర్షపు నీటికి, దాని వలన్ కలుగు పంటకుఉండునట్టి గుణము ఉండదు. శ్రీకృష్ణుడు అర్జునునితో ఇట్లు చెప్పెను—

"సృష్టియొక్క ఆరంభమునందు బ్రహ్మ దేవుఁడు యజ్ఞములతో కూడా ప్రజలను సృష్టించి, 'ఈ యజ్ఞములు సాధనముగా మీరు వృద్ధి పొందుఁడు, ఇవి మీకు ధేనువు పాలనువలె, అభీష్టముల నన్నింటిని ఈయఁగలదు', అని చెప్పెను."

శ్లో॥ సహయజ్ఞాః ప్రజా సృష్ట్వా పురోవాచ ప్రజాపతిః ।
అనేన ప్రసవిష్యధ్వ మేషవోఽస్త్విష్టకామధుక్ ॥
భగవద్గీత-అధ్యాయ. 3-శ్లో. 10

కావున యజ్ఞము సకలాభ్యుదయములకు సాధనమనుట స్పష్టము. యజ్ఞనిర్వాహణమునకు బ్రాహ్మణుఁడు, గోవు అను రెండే ప్రధాన సాధనములు. ఇతర సాధనములు లోపించినప్పుడు వానికి బదులు ఇతర పదార్థములను ఉపయోగింప వచ్చును. కాని బ్రాహ్మణునకు గోవునకు బదులుగా వాఁడ దగినది మఱియొకటి లేదు. మంత్రమును చెప్పుటకు బ్రాహ్మణులు, హవిర్ద్రవ్యములైన పాలు, పెరుగు, నెయ్యి మొదలగువాని నొసంగుటకు గోవు లేకున్నచో యజ్ఞము జరుగనే జరుగదు. బ్రాహ్మణేతరుని మంత్రము, ఇతర పశువు పాడి యజ్ఞమునకు ఉపయోగింపవు. ఉపయోగించినచో ఏమగును? "ఈ పదార్థములతో ఈరీతిగ ఈయౌషధమును తయారు చేయవలయు" నని వైద్యుడు నిర్ణయించినప్పుడో, లేక, "ఈపదార్థములతో ఈరీతిగ అణ్వస్త్రమును (Atom Bomb) తయారు చేయవలయు" నని శాస్త్రజ్ఞుఁడు చెప్పినప్పుడో ఏకారణము చేతనైనను పదార్థములలో గాని పద్ధతిలో గాని మనము మార్పు చేసి ఆయౌషధమునో, అణ్వస్త్రమునో తయారుచేసిన నేమగును? అభిలషించిన ఫలితము రాకపోఁగా విపరీత ఫలితములు కూడ సంభవించును, యజ్ఞ ప్రక్రియ కూడ అట్టిదే. దానివలన మనము అభిలషించిన ఫలము రావలయు నన్నచో శాస్త్రము చెప్పినట్లు చేయవలసినదే. కావున గోవులు, బ్రాహ్మణులు యజ్ఞమునకు అపరిహార్యములైన (Un-avoidable) సాధనములు. అట్లే యజ్ఞములు సువృష్టికి సస్యసౌభాగ్యమునకు సాధనములు. కావున గోవులు, బ్రాహ్మణులు శుభ

స్థితియందున్నచో యజ్ఞములు చక్కఁగా నిర్వహింపబడి సకలమానవులకు అభ్యుదయము కలుగును. గో బ్రాహ్మణుల శుభస్థితియందు ఇతర పశుపక్షి మానవాదుల యభ్యుదయము ఇమిడి యున్నది. అందువలన గో బ్రాహ్మణులకు శుభము కలుగవలయు నని ప్రాచీనులు ప్రార్థించిరి.

ఇతర దేశములలో మన యజ్ఞములు జరుగుటకు వీలు లేదు. ఈ దేశములో కూడ అందఱకును యజ్ఞము చేయు నధికారము లేదు. మఱి సకల దేశములలోని సర్వమానవులకు గో బ్రాహ్మణుల వలన నుపయోగ మే మున్నది ? ఈయుపయోగము నుద్దేశించియే, ప్రపంచములోని సకల మానవులు ఈదేశమునందు పుట్టిన బ్రాహ్మణుని యొద్ద తమ తమ నడవడికలను గూర్చి శిక్షణమును పొందవలయు నని మనువు చెప్పెను. వేదాధికారములేని శూద్రులకు సంధ్యావందన పంచమహాయజ్ఞములు నమస్కార శ్లోక మంత్రములతో ఎట్లు విధింపఁబడియున్నవో అట్లే ఇతర దేశీయులకు వారి యవస్థలను పరిసరములను అనుసరించి సంధ్యావందన యజ్ఞాదులకు పర్యాయముగా దేవతా ప్రార్థన విధానములను బ్రాహ్మణులు ఉపదేశింపవలసి యున్నది. ఆ ధర్మములు వారికి అభ్యుదయ సాధనములగును. బ్రాహ్మణుడు గోవుల పాడితో యజ్ఞానుష్ఠానము గావించుచు తేజస్వియై శుభస్థితి యందున్నప్పుడే సకలాభ్యుదయ సాధనమైన ధర్మమును నిర్భయముగా ప్రభువులు మొదలుగా సకల ప్రజలకు ఉపదేశింపఁగలడు. అప్పుడే ప్రభువులు ధర్మపరులై ప్రజలను ధర్మమార్గమున నడుపఁగలరు. కావుననే ధర్మ సంస్థాపనము కొఱకు భగవంతుఁ డవతరించినప్పుడు ఆయన ప్రధానముగా వేదమును బ్రాహ్మణత్వమును రక్షించుటకే యవతరించు నని శ్రీశంకర భగవత్పాదులవారు భగవద్గీతా భాష్యారంభమున నిట్లు ఉద్ఘాటించినారు. "అధర్మము చేత ధర్మము తిరస్కరింపఁ బడుచుండఁగా, అధర్మము ప్రవర్ధమాన మగుచుండఁగా, జగత్తు యొక్క స్థితిని పరిపాలింపఁ గోరుచున్న యా యాదికర్త నారాయణాఖ్యుడైన విష్ణువు భూలోక బ్రహ్మము యొక్క (వేదముయొక్క) బ్రాహ్మణత్వముయొక్కయు అభిరక్షణము కొఱకు దేవకి యందు వసుదేవుని వలన అంశముగా సంభవించెను గదా! బ్రాహ్మణత్వము యొక్క రక్షణమువలన వైదిక ధర్మము రక్షింపఁబడును. వర్ణాశ్రమ ధర్మ భేదములు బ్రాహ్మణత్వాధీనములై యుండుటయే ఇందులకు హేతువు."

"అధర్మేణ అభిభూయమానే ధర్మే, ప్రవర్ధమానే చ అధర్మే, జగతః స్థితిం పరి పిపాలయిషుః సః ఆదికర్తా నారాయణాఖ్యో విష్ణుః భౌమస్య బ్రహ్మణో బ్రాహ్మణత్వస్య చ అభిరక్షణార్థం దేవక్యాం వసుదేవాత్ అంశేన కిల సంబభూవ; బ్రాహ్మణత్వస్య హి రక్షణే రక్షితస్స్యాత్ వైదికో ధర్మః ; తదధీనత్వాత్ వర్ణాశ్రమధర్మభేదానామ్ ।"

ఇట్లే చతుర్థాధ్యాయము యొక్క ఆరంభమున కూడ భగవంతుడు, "నేను సృష్టి యారంభమున వివస్వంతునకు జ్ఞాన యోగమును ఉపదేశించితి" నని చెప్పు సందర్భమున శ్రీభగవత్పాదుల వారు ఇట్లు వక్కాణించిరి." అధ్యాయద్వయము చేత చెప్పబడిన యవ్యయమైన యీ యోగమును సృష్టియాదియందు వివస్వంతుడైన యాదిత్యునకు, జగత్పరిపాలకులైన క్షత్రియులకు బలమును కలిగించుటకై, చెప్పితిని. ఆ యోగ బలముచేతనే వారు సమాహిత చిత్తులై బ్రహ్మమును క్షత్త్రమును పరిరక్షించుటకు సమర్థులగుదురు. అవి పాలింపబడినప్పుడు జగత్పరిపాలనము శక్యమగును."

"ఇమ మధ్యాయద్వయేనోక్తం యోగం వివస్వతే ఆదిత్యాయ సర్గాదౌ ప్రోక్తవానహ మవ్యయం జగత్పరిపాలయితౄణాం క్షత్రియాణాం బలాధానాయ తేన హి యోగబలేన యుక్తాః సమర్థా భవన్తి బ్రహ్మక్షత్రే పరిరక్షితుమ్। బ్రహ్మక్షత్రే పరిపాలితే జగత్పరిపాలయితుమ్ అలమ్।

కావున ప్రభువులు, తమయభ్యుదయము కొఱకు ప్రజలయొక్క శ్రేయస్సు కొఱకు బ్రాహ్మణత్వమును రక్షింపవలయు ననుట స్పష్టము. ఈయభిప్రాయమునే భోజమహారాజు చంపూ రామాయణ కావ్యారంభమున నిట్లు వ్యక్తీకరించెను—

"లోకమునందు ఉచ్చస్థితి ధర్మము వలననే సంభవించు నేని, ఆ ధర్మము యొక్క యథార్థ జ్ఞానము కృతకేతరములైన (అపౌరుషేయములైన) వచనముల చేతనే (వేదముల చేతనే) కలుగునేని, ఆ వేదములు మహీసురుల చేతనే ప్రకాశము నొందు నేని, ఆమహీసురులకు కాక నాప్రణామము ఎవ్వరికి చెందును ?"

శ్లో॥ ఉచ్చైర్గతి ర్జగతి సిధ్యతి ధర్మత శ్చేత్; తస్య ప్రమా చ వచనైః కృతకేతరై శ్చేత్।
తేషాం ప్రకాశనదశా చ మహీసురై శ్చేత్; తానంతరేణ నిపతేత్ క్వను మత్ప్రణామః॥

ఎవరికైనను అభ్యుదయము ధర్మము వలననే సిద్ధించును. ఆ ధర్మము వేదము వలననే వ్యక్తమగును. ఆ వేదములు బ్రాహ్మణుల వలననే ప్రకాశము నొందును. అందువలన ప్రజాశ్రేయస్సును కోరుప్రభుత్వము బ్రాహ్మణత్వమునే రక్షింపవలసి యున్నది. ఈదృష్టితోనే గోవులను బ్రాహ్మణులను రక్షించు కొఱకే రాజపుత్రులు, రెడ్డిరాజులు, కాకతీయ చక్రవర్తులు తమ శక్తిసంపదలను వినియోగించిరి. వేదయజ్ఞాది పరిరక్షణము కొఱకు బ్రాహ్మణులకు అగ్రహారములను మాన్యములను ఇచ్చినవి బ్రాహ్మణేతరులైన ప్రభువులేయని, బ్రాహ్మణులు బ్రాహ్మణుల కొఱకు యగ్రహారములు ఈయలేదని ఈసందర్భమున గుర్తింపవలసియున్నది. కావున "గోబ్రాహ్మణేభ్య శ్శుభమస్తు నిత్యమ్" అనుసూక్తి కేవలము పురాణాది ప్రవచనములలోని మంగళాశాసనము మాత్రమే కాదు, అది ప్రభుత్వములకు లక్ష్య నిర్దేశముగా నుండెను.

చర్చించవలసిన కొన్ని విషయాలు

12-10-81 తేది ఆంధ్రప్రభ [విజయవాడ] పత్రికలో "జయేంద్రులు మరో వివేకానందులు కాగలరా?" అనే వ్యాసంలో శ్రీ ఎమ్. ఎస్. కృష్ణమూర్తి. మన మతాతీత రాజ్యాంగం ప్రకారం సొంతంగా విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకోడానికి మైనారిటీలకున్న హక్కు కూడా మనకు లేకుండా పోయిందని, చర్చి, మసీదుల విషయాలలో జోక్యం చేసుకోడానికి చేతకాని ప్రభుత్వం మన దేవాలయాలను మాత్రం స్వాధీనం చేసుకోడానికి సిద్ధపడుతున్నదని, స్వదేశంలో స్వరాజ్యంలో భారతీయులకేర్పడిన దుస్థితిని చక్కగా వివరించారు. ఈ నిరాశా నిస్పృహల నుండి ఆనాటి వివేకానందుని వలె ఈనాటి జయేంద్రులు భారతీయులను ఉద్ధరించగలరా అని వారు ప్రశ్నించారు. త్వరలోనే ఈ ప్రశ్నకు సమాధానాన్ని కాలమే చూపగలుగుతున్నది. కాబట్టి దీనిని గూర్చి ఆలోచించవలసింది ఏమీ లేదు. కాని ఈ విషయంలో జయేంద్రుల సామర్థ్యాన్ని అంచనా వేయడానికి రచయిత ఉదహరించిన విషయాలు కొన్ని వివాదాస్పదంగా ఉన్నై.

"జయేంద్ర సరస్వతి సతిని వర్ణవ్యవస్థను వ్యతిరేకించి సంకుచిత పూరీ శంకరులు ఆయనపై విరుచుకు పడ్డారు. కంచి శంకరులకు అది ప్రశంసా పత్రమే. దండకమండలువులను విడిచి పెట్టి జయేంద్ర సరస్వతి ఒక సాధారణ సన్యాసిగానైనా కూడా హీనంగా ప్రవర్తించాలన్న పూరీ శంకరుల ఆరోపణను సైతం వినయంగా పట్టించుకోలేదు." అని శ్రీ కృష్ణమూర్తి ఉదహరించారు.

వినయంగా పట్టించుకోనంత మాత్రాన ఏ ఆక్షేపమైనా ప్రశంసా పత్రమౌతుందా? ఆక్షేపం శాస్త్రబద్ధంగా ఖండించబడి జయేంద్రుల విశ్వాసం సమర్థించబడినప్పుడే ప్రశంసకు ప్రసక్తి వస్తుంది. జయేంద్రులు స్వీకరించిన సన్యాసము వేదవిహితము. దాని ప్రకారమే వారి ప్రవర్తన ఉండాలి. వారిని ఆక్షేపించిన పూరీ పీఠాధిపతి శాస్త్రము ననుసరించి నిర్ణయించి చెప్పినప్పుడు దానిని ఇతరులు పట్టించుకోకపోయినంత మాత్రాన ఆ నిర్ణయం అయోగ్యం కాదు. ఒక శాస్త్రజ్ఞుడు ఒక నిర్ణయాన్ని శాస్త్రీయంగా ప్రకటించినప్పుడు సభ్యులు సదస్సులో చేరి చప్పట్లు కొట్టి ఆమోదాన్ని ప్రకటించవలసిన అవసరం లేదు. శాస్త్ర నిర్ణయానికి శాస్త్రమే ప్రమాణం అవుతుంది కాని మన ప్రశంసలు కావు. ఒకవేళ వారి నిర్ణయం అసంగతమైతే దానితో సమానులైన ద్వారకా పీఠాధిపతులు మొదలైన వారు దానిని ఖండించవలె. వారు పూరీ శంకరుల నిర్ణయాన్ని కాదనలేదు. ఇంత సనాతన ధర్మ విశ్వాసం గల సామాన్య ప్రజలు దానిని పట్టించుకోలేదని కూడ అనడానికి వీల్లేదు. అనేకులు, ప్రకటనలు చేయకపోయినా, జయేంద్రుల వర్తనాన్ని గూర్చి ఖేదం పొందుతూనే ఉన్నారు. ఇటీవలనే, "హిందూమతానికే గొడ్డ

లి పెట్టు" అనే శీర్షికతో శ్రీ చంద్ర మధుసూదన నాయుడు, శ్రీ రాటకొండ రమేష్ చౌదరి, శ్రీ సి. హెచ్. చంద్రశేఖర్ రావు, శ్రీ సి. ఆర్. సి. యం. నాయుడు, 23-9-87 బుధవారం ఆంధ్రజ్యోతి [తిరుపతి] పత్రికలో వ్రాసిన లేఖలో జయేంద్రుల చర్యలను తీవ్రంగా నిరసించారు. కాబట్టి పూరీ శంకరుల ఆక్షేపం జయేంద్రులకు ప్రశంసాపత్రమైందనడం అర్థం లేని మాట.

జయేంద్రులు దండకమండలువులను వదలిపెట్టి పోయిన తర్వాత మరల వాటిని ఎందుకు స్వీకరించ వలసి వచ్చింది? వైదిక సన్న్యాస విధులమీద నియమాల మీద వారికి నమ్మకం లేనప్పుడు వాటిని వదిలి, వారు, బుద్ధుని వలెనో వివేకానందుని వలెనో స్వతంత్రంగా ఉద్యమాన్ని సాగించి సొంత సంస్థను స్థాపించుకొని యుండవచ్చు. కంచి కామకోటి పీఠం వందలయేండ్లుగా వర్ణాశ్రమ ధర్మ పరిరక్షణ మహత్తర లక్ష్యంతో వ్యవహరిస్తున్నదని, ఆ లక్ష్యం కోసమే భక్తులు తరతరాలుగా దానికి కానుకలిస్తూ పోషిస్తున్నారని అందరికీ తెలుసు. అటువంటప్పుడు వర్ణాశ్రమ ధర్మాలను నిరాకరిస్తూ ఎవరైనా ఆ పీఠానికి అధిపతిగా ఉండవలె ననుకోవటం కేవలం అసంబద్ధం. రాష్ట్రీయ స్వయంసేవక సంఘంలో గాని నక్సల్‌బారీ ఉగ్రవాదులలో గాని చేరి, "నేను మీ ఆశయాలను నియమాలను ఒప్పుకోను. అయినా మీకు నాయకుడుగానే ఉంటాను" అని చెప్పటం ఎంత విడ్డూరమో ఇది కూడ అంతే. జీవన విధానంలో క్రమశిక్షణ యొక్క ప్రాముఖ్యాన్ని గుర్తించేవారు ఎవరూ దీనిని అంగీకరించ లేరు.

ఈ సందర్భంలో శ్రీ కృష్ణమణి శ్రీ శంకర భగవత్పాదులవారి వృత్తాన్ని ప్రస్తావించడం చాల శోచనీయం. వారిట్లా అన్నారు- "ఒక సాధారణ సన్న్యాసి ఏ రీతిగా ప్రవర్తించరాని విధంగా ప్రవర్తించిన మరో ఆచార్యుడు సాక్షాత్తు ఆదిశంకరులే. తల్లి చావు బ్రతుకుల మధ్యలో ఉన్నప్పుడు, ఆది శంకరులు ఆమె వద్దకు వెళ్ళి సేవలు చేశారు. ఇది సన్న్యాసులు పాటించవలసిన నియమ నిబంధనలకు విరుద్ధం. మళ్లీ ఆయనే తల్లి కాలం చేసినప్పుడు ఆమెకు అంత్యక్రియలు జరపటం కోసం కాషాయ వస్త్రాలు త్యజించి శ్వేత వస్త్రాలు ధరించి మళ్లీ కొంతకాలం తర్వాత కాషాయ వస్త్రాలు ధరించారు. ఇది కూడ సంప్రదాయోల్లంఘనమే."

శ్రీ శంకర భగవత్పాదులవారే నియమోల్లంఘనము చేసినారని, వారితర్వాత మరల ఇంతకాలానికి ఆ విధంగా చేయగలిగిన సాహసం జయేంద్రులకే కలిగిందని, అది ఏదో ఘనకార్యమైనట్లు శ్రీ కృష్ణమణి నిరూపిస్తున్నారు. వారిద్దరు కావించినది సాహసమైనా కాకపోయినా శ్రీ కృష్ణమణి చేసింది మాత్రం సాహసమే.

ఆది శంకరులు తల్లికి సేవ, ప్రేతకర్మలు చేసినమాట నిజమే. అయినా

వారు, "కాషాయవస్త్రాలు త్యజించి శ్వేతవస్త్రాలు ధరించి మరల కొంతకాలం తర్వాత కాషాయవస్త్రాలు ధరించినా" అన్నమాట అపూర్వంగా ఉంది. శ్రీ శంకరులవారి జీవిత విశేషాలకు శ్రీ మాధవీయ శ్రీ శంకరవిజయమునే ప్రమాణంగా ఈనాడు పెద్దలు స్వీకరిస్తున్నారు. దానిలో 14 వ సర్గలో 46, 47, 48 శ్లోకాలలో ఆదిశంకరులు తల్లికి దహన సంస్కారము చేసినట్లు ఉన్నదే కాని కాషాయ వస్త్రాలు త్యజించి మరల కొంత కాలానికి స్వీకరించినట్లు లేదు.

ఇంక వారు సన్న్యాసధర్మానికి విరుద్ధంగా తల్లికి ప్రేతకర్మలు చేయుట మనేది ఎందువల్ల సంభవించిన దనే ప్రశ్నకు సమాధానం వారు సన్న్యాసాన్ని స్వీకరించిన సందర్భంలోనే ఉంది. సన్న్యసించడానికి వారు తల్లిని అనుమతి కోరినప్పుడు, ఆమె, "శంకరా! నాకు దేహపతనం సంభవించినప్పుడు నీవు వచ్చి సంస్కారం చేయాలి. లేక పోతే నిన్ను కన్నందుకు నాకు ఫలమేమిటో చెప్పు" అని అడిగింది. అప్పుడు వారు "అమ్మా! పగలు గాని రాత్రిగాని నీవు ఎప్పుడు నన్ను స్మరిస్తే అప్పుడు వస్తాను; నీకు సంస్కారం చేస్తాను" అని ఆమెకు మాట ఇచ్చారు. కాబట్టి సామాన్యులవలె మమ కారానికి ఆవేశానికి లోబడి ఆవిధంగా చెయ్యలేదని, వారు తల్లికి ఇచ్చిన మాటవల్ల ఆ విధంగా చేశారని స్పష్టమౌతున్నది. సన్న్యాసాన్ని విధించిన వేదమే "తల్లికి దేవతగా తలిచియుండుము" [మాతృదేవోభవ] అని విధించింది; అట్లాగే ముందుగా "సత్యమును చెప్పుము" [సత్యం వద] అని విధించి తరువాత, "ధర్మమును ఆచరింపుము" [ధర్మం చర] అని విధించింది. ముందు సత్యాన్ని విధించి తరువాత, ధర్మాన్ని విధించడం వల్ల సకలధర్మముల కన్న సత్యము అధికమైనదని, ఎప్పుడైనా ఒకానొక ధర్మంతో దానికి వైరుధ్యము వచ్చినట్లైతే, ఆ ధర్మాన్ని ఉపేక్షించి సత్యాన్నే కాపాడుకోవలసి యుంటుంది. సాధారణమైన సత్యానికే ఇంత ప్రాముఖ్య మున్నప్పుడు మాతృదేవతకు ఇచ్చిన మాటను, ఏ ధర్మాన్నైనా వదులుకొని, నిలుపుకోవలెనని వేరుగా చెప్పనక్కరలేదు. కాబట్టి తల్లికి సంస్కారం చెయ్యవలసిన నియమం ఆయన స్వీకరించిన సన్న్యాసానికి ఆరంభములోనే ఏర్పడింది. అందువల్ల వారు చేసింది నియమ పాలనమే కాని నియమోల్లంఘనం కాదు.

అయితే, సన్న్యాస ధర్మానికి విరుద్ధమని తెలిసి కూడా వారు తల్లికి ఎందు కా మాట ఇచ్చారు? ఆ విధంగా తల్లి కోరినప్పుడు వారు సన్న్యాసాన్నే స్వీకరించకుండా ఉండవచ్చు కదా! కాని వారు అప్పటికే, మొసలి పట్టుకున్నప్పుడు, తల్లి యనుమతి తోనే ఆతుర సన్న్యాసాన్ని స్వీకరించి యున్నారు. ఏ విధంగానైనా ఒక్కసారి సన్న్యాసాన్ని స్వీకరించిన తరువాత దాన్ని వదులుకోడానికి వీలులేదు. అందువల్ల తల్లి

కోరిక ననుసరించి ఆమెకు ప్రేత కర్మలు చెయ్యవలె అనే నియమంతోనే వారు సన్న్యాసాన్ని స్వీకరించారు. కాబట్టి నా [illegible] పాలిన నిర్వాక [illegible] నియమాల్లో [illegible] నాటికి సంబంధమే లేదు.

కాలాను గుణంగా నియమాలను మార్చుకోవటం పరులకోవటం హిందూ మతానికి విరుద్ధం కాదని అదే దాని వైశిష్ట్యమని శ్రీ కృష్ణునణి నిరూపించటానికి ప్రయత్నించారు. "కాలాను గుణంగా మారగలిగిన ఏకైక మతం హిందూమతం. అందుకే ఆధునిక జీవనసరళికి ఈ మతం ఎంతో అనువుగా ఉంటుంది. ఆలోచనా స్వేచ్ఛను అనుమతించే మతమూ ఇదే. ఒకరు నాస్తికుడు కావచ్చు, దేవుడు ఉన్నా లేకున్నా అతనితో మనకు నిమిత్తం లేదనే అజ్ఞేయవాది (యగ్నోస్టిక్) కావచ్చు. అయినా అతడు హిందువు కావటానికి అభ్యంతరం లేదు. అలాగే జీసస్‌ను ఆరాధించే వాడైనా అల్లాను స్మరించే వాడైనా హిందువు కావచ్చు."

ఈనాడు మన దేశంలో అనేకులు ఇటువంటి వాదాలు మన [illegible] [illegible] కి లక్షణాలని చాటుతున్నారు. కానీ ఇది అనాలోచితమైన ప్రసంగం. ఏ మతమైనా కాలానుగుణంగా మారుతూ ఉంటుంది అని అంటే ఇవాళ ఉండే ఆచారాలు [illegible] నాయి రేపటికి మారి పోవచ్చు నన్న మాట. అంటే దానికి నిశ్చితమైన స్వరూపం లేదని యర్థం. దేనికొక ప్రమాణం (standard) లేదన్న మాట. మన మిప్పుడు వెనుకటి యాచారాలు చాల వదులుకొని భోజన విక్రయ [illegible] ల్లో ఎక్కడబడితే అక్కడ అంటరానివా తో కలిసి అన్నిరకాల పదార్థాలు తింటూ హిందువులముగానే పరిగణింపబడుతూ [illegible] న్నాము కదా. అలేవి శ్రీ కృష్ణునణిగారి అభిప్రాయమై ఉంటుంది. ఇప్పటి మన [illegible] హిందూ ధర్మానికి ప్రమాణం కాదు. రోజం [illegible] స్నానం [illegible] [illegible] తింటూ [illegible] [illegible] ప్రమాణ [illegible] స్థితి కాదు. [illegible] ప్రాబల్యం [illegible] ఆచారాను [illegible] పోయి నా [illegible] ఉంటుంది. [illegible] అన్నం తినటం లేదు కదా! కాబట్టి కాలానుగుణంగా మనము [illegible] వేదధర్మ [illegible]. అలా మారే ధర్మాన్ని ఎవరు విశ్వసిస్తారు? ఈ నాటి రాజకీయ నాయకున్ని చూచి. 'ఆయన కేమయ్యా, అఖండ ప్రజ్ఞాశాలి; ఏ సమయంలో ఏ పార్టీలో ప్రవేశించ వలెనో ఎప్పుడు [illegible] కొన్ని పట్టుకొని ఎట్లా పదవిని అధికారాన్ని డబ్బును సంపాదించ వలెనో ఆయనకు తెలిసినట్లు ఎవరికి తెలియదు" అని ప్రశంసించటం ఎట్టిదో హిందూ మతానికి మారుతూ ఉండటమే విశిష్టత అని ప్రశంసించటం కూడ నట్టిదే.

(సశేషము)

ఇలాంటి మతం నేటి హిందువుల ఊహల్లో ఉంటే ఉండవచ్చును కాని, ఈ దేశంలో సృష్టియొక్క ఆరంభమునుండి ఉన్నది వేదధర్మం. అది సనాతన ధర్మం లేదా సదాతన ధర్మం ; అంటే ఎల్లప్పుడూ మారకుండా ఉండేదని యర్థం. సనాతనమైన ఈ ధర్మాన్ని ఉద్ధరించడానికే భగవంతు డవతరిస్తునట్లు రామాయణాది గ్రంథాలలో వివరింపబడి ఉంది. ఈ గ్రంథాలలో నిరూపింపబడిన వర్ణాశ్రమాది ధర్మాలను విశ్వసించి యథాశక్తిగా ఆచరించేవారు., శ్రీరామకృష్ణాదులను అర్చించేవారు, హిందువులు కాగలరు కాని జీససును ఆరాధించేవారు అల్లాను స్మరించేవారు హిందువులు కాలేరు. వారు కూడా హిందువులని మనమనుకున్నా వారు అనుకోరు. వారు కూడా హిందువులే అని మనము అనుకొన్నప్పుడు వారితో కలిసి తినటము వివాహ సంబంధాలు చేసికొనటము తప్పు కాదు అని అనుకోవటం కూడా సంభవిస్తుంది. అప్పుడు జీససును ఆరాధించే వారితో చేరినవారిని వారు క్రైస్తవులుగా, అల్లాను స్మరించే వారితో చేరినవారు మహమ్మదీయులనుగా మార్చుకోవటం సులభం. అప్పుడు వారి యాశయాలు ఫలించి హిందువులనే వాళ్లే మిగులరు. కాబట్టి ఈ విశాల దృక్పథం హిందువులకు ఆత్మహత్యే ఔతుంది.

ధర్మానికి, సమాజజీవనంలో వివిధ ధర్మముల సామరస్యానికి, ఉన్న భేదం గుర్తించక పోవటమే ఈ విశాల దృక్పథభ్రాంతికి కారణం. మన దృక్పథము విశాలమే, సందేహం లేదు. మనము ఎవరిని మతభేదం కారణంగా తరిమివెయ్యటం లేదు ; బలవంతంగా మతాలను మార్చి వాళ్ల వ్యక్తిత్వాన్ని నిర్మూలించటం లేదు. సాంఘిక జీవనంలో మనం వాళ్లతో కలిసి మెలిసే ఉంటున్నాము. ఇంతమాత్రం చేత మనం సనాతన ధర్మాన్ని వదులుకోవలసిన పని లేదు. విజయనగర సామ్రాజ్యంలో చాలమంది మహమ్మదీయులు క్రైస్తవులు మహారాజులకు మిత్రులుగా అధికార పదవులలో కూడా ఉన్నారు. మొగలాయీలతో హోరాహోరిగ పోరాడిన శివాజీ కొలువులో ముస్లిం ఉద్యోగులు భద్రతతో ఉన్నారు. 1857 లో జరిగిన స్వాతంత్ర్యసమరములో నాయకత్వం వహించిన నానాసాహెబుకు విశ్వాసపాత్రులైన సలహాదారుల్లో ముఖ్యుడు అజిముల్లాఖాన్. ఈ సందర్భాలలో హిందువులు గాని ముస్లిములు గాని తమ మతధర్మాలను వదలకుండా ఉండడం గమనించ దగిన విషయం. ఝాన్సీలక్ష్మీదేవికి తోడుగా ఆ సంగ్రామంలో అయిదు వందలమంది పఠానువీరులు పోరాడారు. ఆమె చివరి దశలో "నా శరీరాన్ని మ్లేచ్ఛులు తాకకుండా చూడవలె" అని సాభిప్రాయంగా పఠాను వీరులవంక చూచింది. ఆ ఆజ్ఞను వాళ్లు శిరసావహించి ఆమెను ఆంగ్ల యోధులు తాకకుండా ఆమెకు కవచం వలె నిలిచి తుది వరకు పోరాడారు. మతధర్మ సామరస్యమంటే అది. ఎవరిధర్మాన్ని ఎవరూ వదులుకో లేదు. ఒకరి ధర్మాన్ని మరొకరు ఎంతో శ్రద్ధతో కాపాడారు. ఒకరి దృఢమైన ధర్మ విశ్వాసాన్ని మరియొకరు, మత

ధర్మంలో తాము ఉండి, గౌరవించడమే సామరస్యం. దృఢ విశ్వాసాలే లేని వాళ్లకు సామరస్య మెందుకు ? కాబట్టి హిందువులు అవలంబిస్తున్నది సనాతన ధర్మ మంటూనే, అది కాలాన్ని బట్టి మారుతూ ఉంటుందని యనటం కన్న అసంగత మేమీ యుండదు.

వర్ణ వ్యవస్థను జయేంద్రులు వ్యతిరేకించటం సమంజసమే అని నిరూపించడానికి శ్రీ కృష్ణమణి కొన్ని విషయాలను ప్రస్తావించారు. "కులం జన్మతో రాదు. గుణాన్ని బట్టే కులం. అందుకే క్షత్రియుడైన విశ్వామిత్రుడు బ్రాహ్మణుడు కాగలిగాడు. బ్రాహ్మణుడైన పరశురాముడు క్షత్రియ ధర్మాన్ని పాటించాడు. ఈనాడు కరడుగట్టిన కుల భేదాలు హిందువుల మధ్య చీలికలు సృష్టించి అపచారం చేస్తున్నాయి."

విశ్వామిత్రుడు కేవలం తపస్సు చేతనే బ్రాహ్మణుడు కాలేదు. గాధిరాజు తనకూతురిని సత్యవతిని ఋచీకుడనే మహర్షి కిచ్చి పెండ్లి చేశాడు. ఆ రాజుకు పుత్రులు లేరు. అందువల్ల ఋచీకుడు ఒక యజ్ఞంచేసి బ్రాహ్మణుడును క్షత్రియుడును పుట్టడానికి విడి విడిగా రెండు చరువులను (హవ్యములను) తయారు చేశాడు. బ్రాహ్మణుడు పుట్టటం కోసం ఏర్పరుపబడిన చరువును గాధి భార్య తీసుకుంది. క్షత్రియుడు పుట్టటం కోసం ఏర్పడిన దానిని సత్యవతి స్వీకరించింది.. ఈ సంగతి తెలిసికొని ఋచీకుడు భార్యను మందలిస్తూ, "నీకు క్షత్రియుడు మీ అమ్మకు బ్రాహ్మణుడు జన్మిస్తాడు" అని చెప్పాడు. దీని నెట్లయినా చక్కబరచమని ఆమె ఆయనను ప్రార్థించింది. అప్పు డాయన అనుగ్రహించి, "నీ కొడుకు బ్రాహ్మణుడే అవుతాడు ; నీ మనుమడు మాత్రం ఘోరమైన క్షత్రియ కర్మ చేసేవా డవుతాడు ; నీ తమ్ముడు పుట్టిన తర్వాత కొన్నాళ్లకు బ్రాహ్మణు డౌతాడు" అని ఆ వ్యత్యాసాన్ని చక్కబెట్టాడు. అందువల్ల చరువుయొక్క ప్రభావము చేత విశ్వామిత్రుడు బ్రాహ్మణుడు కాగలిగినాడే కాని కేవలం ఆయనయొక్క తపస్సుయొక్క ప్రభావం చేతకాదు. అట్లాగే క్షత్రియచరువు యొక్క ప్రభావము చేతనే ఋచీకుని మనుమడైన పరశురాముడు క్షత్రియకర్మను చేశాడు.

అసలు వర్ణములు, కులాలు ఒకటి కాదు. కులాలు వృత్తులను బట్టి ఏర్పడినవి. ఒక వర్ణంలోనే వృత్తుల భేదాలను బట్టి ఎన్నో కులాలు ఉన్నవి. రెడ్డి కమ్మ చాకలి మంగలి మొదలుగా ఎన్ని కులములున్నా వీరందరు వర్ణం చేత శూద్రులే. వృత్తుల చేత, వ్యక్తుల కుండే గుణాల చేత పుట్టుకతో వచ్చే వర్ణం మారదు. భీష్ముడు ఎన్ని ధర్మాలు ప్రవచనం చేసినా, శ్రీకృష్ణుడు ఉపనిషత్సారమైన గీతను బోధించినా బ్రాహ్మణులు కాలేదు. ద్రోణుడు అశ్వత్థామ ఎంత యుద్ధం చేసినా క్షత్రియులు కాలేదు. వర్ణమంటే వర్ణింపబడినదని యర్థం. ఒకడు బ్రాహ్మణుడుగా పుట్టి రెడ్డి రాజులనో కమ్మప్రభులనో సేవిస్తూ యజ్ఞాలో పూజలో చేస్తూ, "ఈ వైభవం నాకు కలిగితే ఎంత బాగుండును!" అని భావిస్తూ ఉంటే, మరు జన్మలో అతడు, తాను వరించినట్లుగా,

రెడ్డి వీరుడు గానో కమ్మనాయకుడుగానో జన్మించి కోట్లకొలదిగా డబ్బు, పెద్ద అధికార పదవి, పాదాభివందనాలతో వైభవాన్ని పొందవచ్చు. మరల అతడే అధికారాంతము నందు కలిగే క్లేశం వల్ల విరక్తి పుట్టి, "ఇంతకన్నా బ్రాహ్మణుని వలె ఎక్కడనైనా తపస్సు చేసుకుంటూ ఉండడం మేలు" అని దృఢంగా భావిస్తూ ఉంటే, చేసిన పుణ్య మేదైనా ఉంటే తాను వరించినట్లే మళ్లీ బ్రాహ్మణుడుగా పుట్టవచ్చు. కాబట్టి వర్ణం ఇప్పటికిప్పుడు వచ్చేది కాదు. అది పూర్వ జన్మ కర్మకు, వరణమునకు ఫలంగా పుట్టుక తోనే వస్తుంది. అట్లా వచ్చిన వర్ణం మధ్యలో మారుతుం దనటం అసంగతం. అది సృష్టి లక్షణం కాదు. మామిడి చెట్టు కొంతకాలానికి వేపచెట్టుగా మారటం లేదు. ఆవు గుఱ్ఱం కావటం లేదు. సృష్టి సిద్ధములైన ఈ భేదాలు లేకపోతే మనకు దైనందిన వ్యవహారమే ఉండదు. కుక్కల్లో గుఱ్ఱాల్లో ఎద్దుల్లో జాతిని జాగ్రత్తగా గుర్తించి, వాటికి శాస్త్రాలు తయారు చేసి, భేదాలని బట్టి వెలలు నిర్ణయిస్తున్న మనం మనుష్యులలో మాత్రం వర్ణ భేదాలు జన్మసిద్ధం కావనటం అశాస్త్రీయం. అంతే కాదు. అట్లా అనటం జన్మనిచ్చిన తల్లి దండ్రులను అవమానించటమే అవుతుంది.

కుల భేదాలు మన సమాజంలో చీలికలు సృష్టించి అపకారం చేస్తున్న వనేది కూడ పెద్ద భ్రమ. స్వార్థపరత్వము దురాశ మొదలైన వాటివల్ల చీలికలు ఏర్పడుతున్నవేకాని కులాల వల్ల కాదు. రాజ్యం కోసం పోరాడిన కౌరవులు పాండవులు ఒక కులం వారే కదా! ఇప్పుడు నాయకత్వం కోసం పదవుల కోసం పోరాడుతున్న రెడ్లు కమ్మలు ఒక వర్ణం వారే కదా! అవసరమైనప్పుడు వీరే అన్ని భేదాలు విస్మరించి పాదాభివందనాలు చేసి పదవులు కాపాడుకుంటూనే ఉన్నారు. కాబట్టి పదవీకాంక్ష మొదలైనవి చీలికలను సృష్టిస్తున్నవి, కాని కులాలు కాదు. బ్రిటిషువారు ప్రాంతీయ స్వపరిపాలనం పేరుతో (local self government) ఎన్నిక లనే ముసలాన్ని ప్రయోగించడానికి పూర్వం మన గ్రామాల్లో అన్ని కులాలవాండ్లు ఎంతో ఆప్యాయతతో బంధువుల వలె మెలగుతూ ఉన్నా రనేది అందరికీ తెలిసిన సత్యమే.

చరిత్రను పరిశీలిస్తే కూడ వర్ణవ్యవస్థ మన సమాజానికి ఉపకారమే కాని అపకారం కాదని స్పష్టమౌతుంది. శ్రీ మాధవరావు సదాశివ గోల్వర్కరు ఈ విషయాన్ని విపులంగా నిరూపించారు. దానిలోని సారాంశమిది-"వర్ణవ్యవస్థ మన దేశంలో వేల యేండ్లుగా ఉంది. సమాజాభ్యుదయాన్ని గాని ఐక్యాన్ని గాని అది భంగపరచినట్లు ఒక్క దృష్టాంతం కూడ లేదు. నిజంగా అది సాంఘిక సామరస్యాన్ని కలిగిస్తూ పెద్ద స్నేహ బంధంగానే ఉంది. పరదేశీయుల దాడులు జరిగినప్పుడు మనరాజులు దెబ్బ తిన్నది కులభేదాల వల్ల కాదు. ద్రోహులైన తమ కులంలోని కుటుంబంలోని వారివల్లనే వారు దెబ్బతిన్నారు. పృథ్వీరాజును నాశనంచేసింది అతని మామ జయచంద్రుడే. రాణా ప్రతాపసింహుని వేటాడిన వాడు రాజా మాన్‌సింగ్ రాజపుత్రుడే. ఈ వినాశ పరంపరల

క ద్రోహ బుద్ధియే కారణం కాని వర్ణ భేదము కుల భేదము కాదు. వర్ణ భేదాలు లేని ఇరాన్ ఈజిప్టు రోమ్ మొదలైన ప్రాంతాలలోని సమాజాలు ఇస్లాం దాడులకు విధ్వంసమునై ముస్లిం సమాజాలుగా మారిపోయినవి. ఆ సమాజాలు మరల పూర్వ స్వరూపంలో తలయెత్తనే లేదు. వర్ణ వ్యవస్థ ఉన్న భారతదేశంలోని ఈ సమాజం వేలయేండ్లుగా విదేశీయుల దాడులను ప్రతిఘటిస్తూనే ఉన్నది. కాని నిర్మూలం కాలేదు. భారతదేశంలో కూడా ఎక్కడైతే బౌద్ధం వర్ణ వ్యవస్థను భంగపరచిందో అక్కడే గాంధారము తూర్పు బెంగాల్ మొదలైన ప్రాంతాలలోనే హిందూసమాజం ముస్లిందాడులకు పూర్తిగా లొంగిపోయింది. వర్ణ వ్యవస్థ దృఢంగా ఉన్న ఢిల్లీ మొదలైన ప్రాంతాలలో హిందూసమాజం దృఢంగానే నిలిచింది. వర్ణభేదరహిత సమాజాలు ప్రత్యర్థుల దాడులకు నామరూపాలు లేకుండా పోగా, వర్ణ వ్యవస్థకు కట్టుబడి ఉన్న హిందూసమాజం ఈనాటికీ శ్రీరామకృష్ణ పరమహంస వివేకానందుడు తిలక్ మొదలైన మహాపురుషులను సృష్టిస్తూనే ఉంది. ఈనాడు వర్ణవ్యవస్థను నిందిస్తూనే మన నాయకులు ఓట్లకోసం తమ కులం వారిని కౌగిట్లో బంధిస్తూ ఇతరకులాలపై ద్వేషం కురిపించటం కేవలమైన స్వార్థంతో అల్పమైన అధికారదాహంతోనే చేస్తున్నారు. (Pages 108, 109, 110, Bunches of Thought, IVth Impression, December, 1968, Vikram Prakashan, Bangalore)

పై నిరూపణను బట్టి ఇతర సమాజాలకు లేని జీవశక్తిని బలాన్ని ప్రసాదించి మన సమాజానికి కలిగిస్తున్నది, వర్ణ వ్యవస్థయే అని స్పష్టమౌతున్నది. కాబట్టి అదే ఈ సమాజానికి విశిష్ట లక్షణం. అది పోయిన మర్నాడు, ఇతర సమాజాల వలె, మన సమాజం కూడ నామరూపాలు లేకుండా పోతుంది.

ఇంక శ్రీ కృష్ణమణి జయేంద్రులు మరో వివేకానందుడు కావలె అని ఆశించడంలో వివేకానందుడు కూడ వర్ణరహితమైన సమాజాన్ని అభిలషించినాడనే అపోహ దృఢంగా ఉంది. శ్రీరామకృష్ణ వివేకానంద భక్తులు కూడా చాలామంది ఈ విధంగానే భావిస్తున్నారు. శ్రీరామకృష్ణ పరమహంస వర్ణ ధర్మాలను ఆచారాలను నిరాకరించక పోగా అనేక సందర్భాలలో వాటిని తప్పక పాటించవలసిన దనే చెప్పాడు. అట్లాగే వివేకానందుడు కూడా వర్ణ వ్యవస్థా ప్రాశస్త్యాన్ని అనేక పర్యాయాలు ఉద్ఘాటించాడు. "నేను వర్ణ విభాగమును నిర్మూలింప వలయునని చెప్పుట లేదు. వర్ణ వ్యవస్థ చాల మంచిది........వర్ణ వ్యవస్థ పోకూడదు ; దాని నప్పు డప్పుడు చక్కబరచుకొనుచుండ వలయును. ఈ ప్రాచీన నిర్మాణమున, ఆవశ్యక మగుచో రెండు లక్షల నూతన వ్యవస్థలను నిర్మించుకొనఁగల జీవశక్తి గలదు. వర్ణ వ్యవస్థా నిర్మూలనము నభిలషించుట కేవలము మూర్ఖత్వమే." (p. 143, 144, 148-Part V-Complete Works)

"........ వంశ పరంపరానుగతమైన యీ వర్ణ వ్యవస్థ కొన్ని మర్యాదలకు సంప్రదాయములకు బద్ధమై యాయా వర్ణముల లోని జనసామాన్యమునకు నెమ్మదిగా నిశ్చితముగా అభ్యుదయమును కలిగించుచునే యున్నది. కులభేద పక్షపాతములకు దూరమై ప్రభుత్వము ప్రజలనందఱను సమదృష్టితోఁ జూచుచున్నచో, వెనుకఁ బడిన జాతులలోని ప్రజలు క్రమ క్రమముగా నభ్యుదయము నొందఁ గలరు." (p. 403, Part IV-Complete Works)

"........ సర్వ విషయములందును సంతృప్తి నొసఁగఁ గల ధర్మము, మన సనాతనధర్మమున కెనయగు ధర్మము, ప్రపంచమున మఱియొకటి లేదని యనేక సంవత్సరములకు ముందే కనుగొంటిని..స్వధర్మమగు నిట్టి సనాతన ధర్మమును మనదేశీయు లలక్ష్యము చేయుచుండుట శోచనీయము .... దేశము నుద్ధరించు తలపున మన సనాతన ధర్మమును దలక్రిందు చేయఁ జూచు సంస్కర్తలు కొందఱు, రాముని కామ్ముని కూడ సేవింపమను వారు కొందఱు, కాని వీరాత్మవంచకులు ...." (పుట 370-శ్రీ వివేకానంద జీవిత చరిత్ర-మే 1966 ప్రకాశనము)

సనాతన ధర్మంలో ప్రధానాంశం వర్ణాశ్రమ వ్యవస్థయే. ఇదే శ్రీరాముడు శ్రీకృష్ణుడు మొదలైన అవతార పురుషుల చేతనే కాక రాణాప్రతాపసింహుడు శివాజీ కాకతీయ చక్రవర్తులు విజయనగర సమ్రాట్టులు రెడ్డిరాజులు మొదలగు వారిచేత కూడ పరిరక్షింప బడుతూ వచ్చింది. కాబట్టి ఈనాడు కూడ వర్ణవ్యవస్థ ఆధారంగానే సమాజాన్ని బలపత్తరంగా రూపొందించటానికి ప్రయత్నించ వలసిందే, కాని వర్ణ వ్యవస్థా నిర్మూలనానికి ప్రయత్నించటం, వివేకానందు డన్నట్లు, కేవలము మూర్ఖతయే అవుతుంది. ఇరవయ్యో శతాబ్దంలో పద్మవ్యూహం వలె ఏర్పడుతున్న సమాజ జీవన విధానంలో వర్ణవ్యవస్థను బలపరచటం సాధ్యమవుతుందా అని శంకించటం పనికిరాదు. సంకల్ప బలానికి అసాధ్యమైనది ఏదీ లేదు. దాస్యంలో ఉన్న భారతదేశం నుండి అమెరికాకుపోయి వివేకానందుడు సనాతనధర్మ విజయఢంకాను మ్రోగించటం సాధ్యమౌతుదని ఎవరైన కలలో నైన అనుకున్నారా? కాని ఆయన యొక్క సంకల్పబలం చే సాధ్యమైంది. "ఇది మంచిది. దీన్ని తప్పక సాధించవలె" అనే దృఢ నిశ్చయం కలిగితే, దానికి తగిన మార్గం కూడ వెంటనే స్ఫురిస్తుంది; దైవం కూడ అందుకు తోడ్పడుతుంది. ఇది మంచిది కాదని ఒక విషయం గురించి మనకు నిశ్చయ మేర్పడినప్పుడు ఇంక దాన్ని గురించి ఆలోచించటానికి కూడ మనస్సు అంగీకరించదు. కాబట్టి మనస్సు ఉంటే, మార్గం కూడా ఉంటుంది.

"హిందూ ధర్మాన్ని బ్రాహ్మణ మతంగా పరిగణించడం అర్థరహితం" అన్న విషయాన్ని శ్రీ కృష్ణమణి చక్కగా నిరూపించారు. కాని విషయ వివరణంలో వారు వివాదాస్పదములైన కొన్ని విషయాలను ఉల్లేఖించారు." .... రామాయణం వ్రాసిన వాల్మీకి ఒక గిరిజనుడు. మహాభారతం వ్రాసిన వేద వ్యాసుడు జాలరి వనితకు

పుట్టినవాడు .... కృష్ణుడు జన్మతః క్షత్రియుడైనా యాదవుల యింట పెరిగినవాడు"—

ఇవి కేవలం అపోహలు. వాల్మీకి ప్రచేతసు డనే మహర్షికి పదియవ పుత్రుడు. ఈయన ఆమాట రాముని సభలోనే చెప్పుకున్నాడు. (శ్రీమద్రామాయణము- ఉత్తర కాండము-96 వ సర్గ-శ్లో 19) వేదవ్యాసుని తల్లియైన సత్యవతి వసురాజు కూతురు. దాశరాజు ఆమెను పెంచాడు. ఆమె అతని కూతురు కాదు. కృష్ణుడు క్షత్రియుడైనా యాదవుల యింట పెరిగినాడంటే, యాదవులు క్షత్రియులు కాదని శ్రీ కృష్ణమణి అభిప్రాయం వ్యక్తమౌతున్నవి. యయాతి మహారాజుయొక్క కుమారులలో యదువు ఒకడు. అతని వంశమువారు యాదవులు. కాబట్టి వారు క్షత్రియులే. కృష్ణుడు చిన్నప్పుడు పెరిగింది యాదవుల యింట కాదు, యశోదానందుల యింటిలో పెరిగాడు. యశోదానందులు, గొల్ల పల్లెకు ప్రభువులవలె ఉండినప్పటికీ, గొల్లలు కాదు, వైశ్యులు. శ్రీకృష్ణుని చరిత్ర విషయంలో ఇటువంటి యపోహలు కొల్లలుగా ఉన్నవి. వాటిని తొలగించటానికి ఒక గ్రంథము కావలసి ఉంది.

"సతి" ని గూర్చి శ్రీ కృష్ణమణి ఉటంకించిన విషయాలు కూడా నిరాధారములే. "మొగల్ దురాక్రమణ తర్వాతనే "సతి" దురాచారం హిందూ సంస్కృతిలో ప్రవేశించింది. అంతకు ముందు ఇది లేదు .... మహాభారతంలో పాండురాజు మరణించాక కుంతి సహగమనం చెయ్యలేదు..... "సతి" కి హిందూ ధర్మానికి ఎటువంటి సంబంధం లేదు."

ఇది చాలా విచిత్రంగా ఉంది. "కుంతి సహగమనం చెయ్యలేదు" అని తెలిసినవారికి మాద్రి సహగమనం చేసిందన్న సంగతి తెలియదా? ఆ సహగమనం జరిగిన తర్వాత పదునారు వేలమంది మునులు పాండవులను కుంతిని హస్తినాపురానికి తీసికొని వచ్చి, వారిని భీష్మాదులకు అప్పగిస్తూ మాద్రితో గూడ పాండురాజు స్వర్గానికి పోయినాడని చెప్పారు. (ఆది పర్వము-పంచమాశ్వాసము-ప. 184) కాబట్టి పదునారువేల మునులు ఆ సహగమనాన్ని చూచి ఆమోదించారనుట స్పష్టము. భీష్మాదులు కూడ అది అనాచారమని దురాచారమని యనలేదు. పతితో సహగమనం చేసిన స్త్రీకి "అశ్వమేధ ఫలము తథ్యంబు గలుగు, ఇదవదమ్మన కిదె వేదభాషితంబు" [అశ్వాసము—2—పద్య, 46] అని బృహస్పతి లోపాముద్రకు చెప్పినట్లు కాశీ ఖండంలో ఉంది. కాబట్టి "సతి" హిందూ ధర్మానికి ఎటువంటి సంబంధం లేదనటం కుదరదు. అది మొగలాయీల తర్వాతనే మన సంస్కృతిలో ప్రవేశించిందనుకోవటం కేవలం అపోహ. కాని సహగమన మనేది ఎప్పుడూ నియతం కాదు. అది ఎప్పుడూ ఐచ్ఛికమే. దశరథుడు పోయినప్పుడు కౌసల్యాదులు సహగమనం చెయ్యలేదు. ఆవిధంగా చెయ్యమని ఎవరూ వారిని బలవంత పెట్టలేదు; ప్రోత్సహించ లేదు. కాబట్టి బలవంతంగా సహగమనం చేయించటం మాత్రం అధర్మమే ; సందేహం లేదు.

బ్రాహ్మణుని తిరుగుబాటు

1 హైహయ వంశీయుఁడు కార్తవీర్యార్జునుడు దత్తాత్రేయు నారాధించి అణిమాద్యష్ట సిద్ధులను పొందెను. యోగశక్తిచే నతఁడు కావలసినపుడు వేయి బాహువులను పొందఁ గలిగి యుండెను. ఒకప్పు డాతఁడు నర్మదయందు భార్యలతో జలక్రీడ లాడుచు విలాసముగా వేయిచేతులతో ప్రవాహము నరికట్టెను. నది పొంగి వెనుకకు ఒడ్డులను దాటి ప్రవహించెను. ఆ ప్రవాహ వేగమున దాపుననే విడిసియున్న రావణుని యొక్క శిబిరములు కొట్టుకొని పోయెను. రావణుఁడు నది ఎదురెక్కి వచ్చుటకు కారణము నరయుచు వచ్చి క్రీడించుచున్న కార్తవీర్యునిజూచి క్రుద్ధుఁడై మూర్కొనెను. స్త్రీలందఱు చూచి నవ్వుచుండఁగా కార్తవీర్యుఁడు వానిని లీలామాత్రముగ కోతిని వలె పట్టి మాహిష్మతికి గొనిపోయి చెరసాలయందు బంధించి, వాని తాతయగు పులస్త్యుఁడు వచ్చి అనునయింపఁగా, వదలి పెట్టెను. పరాక్రమమున ఆతనిని మించిన వారు క్షత్రియులు గాని రాక్షసులు గాని అప్పుడు ఎవరును లేకుండిరి.

2) ఆతఁ డొకనాఁడు వేటకై వనములందు విహరించుచు జమదగ్ని మహర్షి యాశ్రమము చెంతకు వచ్చెను. మహర్షిని సందర్శించుటకై యాతఁడు ఆశ్రమమున ప్రవేశించెను. జమదగ్నియు మహారాజునకు స్వాగతమును పలికి హోమధేనువు యొక్క మహిమచేత మంత్రి సేనా సమేతముగా ఆశ్చర్యకరమైన యాతిథ్యము నొసంగెను. ఆ గోవుయొక్క మహిమకు అందఱును ఆశ్చర్యపరవశులై ఇట్టి దొకటి యీ లోకమున కలదా అని ప్రశంసింపఁ జొచ్చిరి. సాటిలేని యైశ్వర్యముతో విరజిల్లుచున్న యా మహారాజున కాప్రశంసలు భరింపరాని వయ్యెను. తన సంపదను మించిన సంపదకు సాధనమైన గోరత్నము ఒక సామాన్య బ్రాహ్మణుని యొద్ద నుండుట తన ప్రాభవమునకు కొఱత కలిగినట్లుగా భావించి ఆతఁడు వెంటనే ఆ గోవును దూడతోకూడ రాజధానికి తీసికొనిరండని భటుల కాజ్ఞాపించి వెడలిపోయెను.

3) అప్పుడు పరశురాముఁడు ఆశ్రమములో లేఁడు. రాజభటులు హోమధేనువును దూడను బలవంతముగా తీసికొనిపోయిన తరువాత కొంతసేపటికి పరశురాముఁడు తిరిగి వచ్చెను. ఆతనిని జూడగనే ఆశ్రమవాసు లందఱును ఎదురేగి కన్నీళ్ళతో కార్తవీర్యుని దౌర్జన్యమును గూర్చి చెప్పిరి. అతఁడు రోషావిష్టుఁడై వెంటనే కవచమును అక్షయ తూణీరములను ధరించి విష్ణుధనువును పరశువునుగైకొని

మాహిష్మతీ నగరము వైపు పరువిడెను. అప్పటి కింకను రాజు నగరమున ప్రవేశింపలేదు. భార్గవరాముని సింహగర్జనము విని సైన్యము సంభ్రమముతో వెనుదిరిగి ఆతనిని చుట్టుముట్టెను. భార్గవుడు ఒక్క పిడికిలియందు వందల బాణములను సంధించి వేయుచు సమీపించిన వారిని పరశువునకు బలిగావించుచు సైన్యమును నిర్మూలించెను. గోరత్నముచేతనే కాక పరాక్రమము చేత కూడ అతిశయించుచున్న యా బ్రాహ్మణుని జూచి కార్తవీర్యుడు అసూయావిష్టుడై విజృంభించి అయిదువందల చేతులలో అయిదు వందల ధనువులను ధరించి మిగిలిన యయిదు వందల చేతులతో బాణములను సంధించుచు రథమును రామునిపైకి తోలించెను. భార్గవుడుగ్రుడై ఒక్క వింటియందే అయిదు వందల బాణములను సంధించి వాని ధనువులను ఖండించి కనుఱెప్పపాటు మాత్రమున రథముపైకి లంఘించి కార్తవీర్యుని వేయి బాహువులను శిరస్సును ఖండించి సింహగర్జనము గావించెను. అదిచూచి కార్తవీర్యుని పుత్రులు పదివేలమంది భయభ్రాంతులై పారిపోయిరి. రాముడు దూడతో కూడ హోమధేనువును గైకొని ఆశ్రమమునకు తిరిగి వచ్చెను.

4. ఆశ్రమవాసు లందఱు ఆశ్చర్యముతో ఆనందముతో చుట్టును చేరి జయ జయ ఘోషలు సలుపుచుండగా రాముడు తండ్రి యొద్దకు పోయి నమస్కరించి యుద్ధ వృత్తాంతమును వర్ణించి చెప్పెను. ఆ మహర్షియు అంతయును శాంతముగ విని యిట్లనెను. "వత్సా! రామా! సర్వదేవమయుడైన మానవేంద్రుని వధించి మహా పాపమొనర్చితివి. తండ్రీ! మనము బ్రాహ్మణులము గదా! బ్రాహ్మణులు క్షమా గుణముచేత పూజింపబడుచున్నారు. లోకగురుడయిన విధాతయు క్షమచేతనే పరమేష్ఠిపదమును పొందియున్నాడు. సూర్యుని యందు కాంతివలె మనయందు బ్రాహ్మమైన లక్ష్మి క్షమచేతనే వెలుగొందును. విష్ణుదేవుడును క్షమావంతుల విషయముననే సంతోషము నొందును. మూర్ధాభిషిక్తుడయిన రాజును చంపుట బ్రహ్మహత్య కన్నను మించిన పాతకము. కావున విష్ణుదేవుని ధ్యానించుచు తీర్థములను సేవించుచు ఈ పాపమును పోగొట్టుకొనుము." తండ్రి యాదేశమున రాముడు అట్లే యొక్క సంవత్సరము తీర్థయాత్రలు గావించి పాప రహితుడై తిరిగి వచ్చెను.

5) పలు దిక్కులకు పారిపోయిన కార్తవీర్యుని కుమారులు మెల్లగా రాజధానికిచేరి తండ్రి వధను తలంచుకొని రోషావిష్టులై ఎట్లయినను పగ దీర్చుకోవలయు

నని నిశ్చయించుకొని అవకాశము కొఱకై వేచియుండిరి. ఒకనాఁడు రాముఁడు అనుచరులతో కూడ ఆశ్రమము నుండి వెడలిపోవుటను గమనించి ఆ రాజపుత్రులు వెంటనే ఆశ్రమమునం జొచ్చి అగ్ని హోత్ర గృహమునందు పరమాత్మ ధ్యాన నిష్ఠుఁడై యున్న జమదగ్ని శిరమును ఖండించి పారిపోయిరి. రేణుక గుండెలపై కొట్టుకొనుచు, "ఓ రామా! రామా! రమ్ము" అని ఎలుఁగెత్తి ఏడ్చుచుండెను. తల్లి యొక్క ఆర్తనాదమును విని రాముఁడు పరువెత్తుకొని వచ్చి తండ్రిని జూచి విలపించి క్రోధవేగ విమోహితుఁడై క్షత్రియుల నంతమొందింపక తప్పదని తలంచి యా కళేబరమును కాపాడుచుండుఁడని సోదరుల కప్పగించి యుద్ధసన్నద్ధుఁడై పరశువును గైకొని మాహిష్మతి వైపు పరుగిడెను.

6) కోటలో గుమికూడిన రాజకుమారులు అనంతర కార్యక్రమములనుగూర్చి ఆలోచించుచుండిరి. బ్రహ్మర్షి హత్యను గూర్చి విని ప్రజలు సంతప్తులగుచుండిరి. నగరము విగతప్రభమై యుండెను. రాముఁడు ప్రళయకాల రుద్రునివలె నగరమున ప్రవేశించి రాజకుమారుల తలలను ఖండించి కుప్పవేయఁగా నగర మధ్యమున అది యొక కొండవలె నయ్యెను. రక్తము కొండవాగు వలె భయంకరమై ప్రవహించెను. అంతటితో శమింపక ఆ భార్గవుఁడు అనుచరులను అన్నిదిక్కులకు పంపి వీరులైన క్షత్త్రియులందఱను శమంతపంచకమునకు రావలసినదిగా ఘోషణము గావించెను. క్షత్త్రియులును ఆ ఘోషణమును సహింపఁజాలక భార్గవుని ఎట్లయినను నిర్మూలింప వలయునను తలంపుతో సన్నద్ధులై గుమికూడి దండెత్తి పోయిరి. రాముఁడు వారి నందఱను నిశ్శేషముగావధించెను. అట్లు రాముఁడు వీరాహ్వానము గావించుచుండఁగా ఇరువది యొక్క పర్యాయములు క్షత్త్రియ వీరులు సబాలవృద్ధముగా సన్నద్ధులై వచ్చి అతని వైష్ణవ ధనువునకు పరశువునకు బలియైపోయిరి. వారి రక్తముతో ఆ క్షేత్రమున తొమ్మిది మడుఁగు లేర్పడెను. ఇంక ఎచ్చటను క్షత్త్రియ వీరులు లేరని తెలిసికొని శాంతించి తండ్రియొక్క తలను శరీరముతో కూర్చి పితృమేధమును గావించెను. జమదగ్ని తపోమహత్త్వమున సప్తర్షి మండలమునఁ జేరి విరాజిల్లెను.

7) భూమి యంతయు అరాజకమగుటచే ప్రజాపాలనము కొఱకై రాముఁడు సకల ధారుణికి తానే మహారాజుగా పట్టాభిషిక్తుఁడై అకృతవ్రణుఁడు మంత్రిగా పరిపాలించుచు నూతన స్మృతిని సైతము రచించెను. పిదప తానుకావించిన రాజ సంహారము వలని పాపము శమించుటకై రాముఁడు పెక్కు యజ్ఞములను గావించి తూర్పు

దేశమును హోతకు, దక్షిణమును బ్రహ్మకు పడమటి దిశను అధ్వర్యువునకు ఉద్గాతకు ఉత్తర భాగమును మధ్యలోనున్న యార్యావర్తమును ఉపద్రష్టయైన కశ్యపునకును దక్షిణగా నిచ్చి సరస్వతీ నదియందు అవభృథ స్నానము గావించి మేఘముల యావరణము తొలంగిన సూర్యునివలె ప్రకాశించెను. భూమినిగైకొన్న కశ్యపుఁడు భార్గవుని జూచి "ఇంక ఈ భూమి యంతయు మాది. నీ విచ్చట నుండరాదు. ఎక్కడికైనఁ బొమ్ము" అని శాసింపఁగా రాముఁడు "సరే. కాని తీర్థయాత్రలకై నాకు కొంచెము అవకాశ మొసంగుఁడు" అని ప్రార్థించెను. అందులకు కశ్యపుఁడు, "అట్లయినచో పగలు తీర్థయాత్రలు గావించుచు ఇచ్చట పర్యటించినను రాత్రికి నీ విచ్చట నుండరాదు" అని పలికెను. పరశురాముఁడు వెంటనే ఆర్యావర్తమును వీడి దక్షిణమునకు వచ్చి పశ్చిమ సముద్ర తీరమున సముద్రములోనికి చొచ్చుకొనియున్న మహేంద్రగిరిపై నివాస మేర్పఱచుకొని తపస్సుచేయ మొదలిడెను.

8) యజ్ఞములచేత పాపరాహిత్యమును పొందిన భార్గవుఁడు చిరకాలము తపమొనర్చి ఉత్తమ లోకములను సంపాదించెను. తరువాత కొంతకాలమున కాయన తీర్థయాత్రలకై ఆర్యావర్తమున సంచరించుచుండఁగా "దశరథుని పుత్త్రుఁడైన శ్రీరామచంద్రుఁడు శివుని విల్లును భగ్నమొనర్చి జనకుని పుత్త్రికను పరిగ్రహించెను" అన్న వార్తను వినెను. ఆయన శివుని శిష్యుఁడు. ఒకానొక క్షత్త్రియబాలుఁడు పరమేశ్వరుని ధనువును భగ్నమొనరించె నన్నంతనే మరల భార్గవునకు క్షత్త్రియులపై రోషముదయించెను. "పరమేశ్వరుని ధనుస్సునే భగ్నమొనర్చుటకు తెగించిన క్షత్త్రియుఁడు ఇంక ఏ యకృత్యమునకు సాహసింపకుండును? క్షత్త్రియుల యీ యౌద్ధత్యమును సహింపరాదు. దీని నిప్పుడే అణఁచివేయవలె అను తలంపుతో ఆయన సన్నద్ధుఁడయి, మిథిలనుండి అయోధ్యకు సైన్య సమేతముగా మరలిపోవుచున్న దశరథునకు ఎదురుగా నేగెను. వసిష్ఠాది మహర్షులు భార్గవునకు స్వాగతము పలికి అర్ఘ్యపాద్యాదులతో సత్కరించిరి. దశరథుఁడు దీనుఁడయి తన కుమారులను రక్షింపుమని ఆయనను ప్రార్థించెను. కాని ఆయన దశరథుని మాటలను లెక్కపెట్టక శ్రీరాముని జూచి యిట్లనెను. "హైహయులు మా తండ్రిని హత్యగావించిరి. ఆ పగ తీఱుటకై క్షత్త్రియుల నందఱను ఇరువదియొక్క పర్యాయములు సంహరించి శాంతించి మహేంద్రగిరియందు వసించుచు తపశ్శక్తిని సమార్జించుచుంటిని. ఇప్పుడు నీవు పరమేశ్వరుని ధనుస్సును భగ్నమొనర్చితివనివిని నీ శక్తిని పరీక్షించుటకై వచ్చితిని.

పూర్వము శివకేశవుల సంగ్రామమున కేశవుని యొక్క హూంకారముచే శివుని విల్లు బెండయ్యెను. అదియే నీచేత భగ్నమయ్యెను. విష్ణుదేవుఁడు తన విల్లును ఋచీకున కొసంగెను. ఆయన వలన అది మాతండ్రియైన జమదగ్నికి సంక్రమించెను. ఆయన నా కొసంగెను. క్షత్త్రియ ధర్మమును స్మరించి నీవు ఈ వింటిని ఎక్కుపెట్టఁ గలిగినచో నిన్ను వీరునిగా లెక్కపెట్టి నీవు నాతో యుద్ధ మొనర్చుటకు అంగీకరింతును" అని పలికెను. తండ్రి వసిష్ఠాది గురుజనులును సమీపముననే యుండుటచే శ్రీరాముఁడు కోపించియు ఔద్ధత్యమును చూపక కంఠస్వరమును పెంచక మెల్లగా "మీ తండ్రిగారి యొక్క పగను తీర్చుటకై నీవు కావించిన శత్రు సంహారమును గూర్చి విన్నాను. అందులకు నేనును అంగీకరించుచున్నాను, కాని నన్ను అశక్తునిగా భావించి నీవు మాటాడుటను మాత్రము సహింపను. ఇదిగో నాతేజమును చూడుము" అని పలికి భార్గవుని చేతినుండి ధనువును శరమును గైకొని ఎక్కువెట్టి బాణమును సంధించి ఇట్లనెను. "నీవు బ్రాహ్మణుఁడవు. అందును విశ్వామిత్రునకు బాంధవుఁడవు. కావున, నీపై ప్రాణాంతముగా బాణమును ప్రయోగింపఁ జాలను. కాని వైష్ణవమైన యీ బాణము అమోఘము. దీనిచేత నీ పాదగతిని ఖండింపుమందువా లేక తపస్సుచే నీవు ఆర్జించిన లోకముల ఛేదింపుమందువా ? చెప్పుము."

9) మాటమాత్రముననే శ్రీరాముఁడు శరచాపములను గైకొని శరసంధానము గావించినంతనే భార్గవుఁడు తన శక్తి యంతయు ఉడిగిపోయినట్లు నిశ్చేష్టుఁడయ్యెను. విష్ణుధనువును గైకొని విరాజిల్లుచున్న శ్రీరామచంద్రుని జూచుటకు ఇంద్రాది దేవతలును వచ్చి యుండిరి. ఆ సన్నివేశమును చూచినంతనే భార్గవునకు విష్ణుదేవుఁడే ఆ బాలుఁడుగా అవతరించెనని స్ఫురించి మెల్లగా నిట్లనెను. "నీవు విష్ణుదేవుఁడవు. లోకేశ్వరుఁడ వైన నీవలన నేను పరాజయమునొందుట నాకు అవమానకరముకాదు కశ్యపున కిచ్చిన మాట చొప్పున నేను రాత్రియగు నప్పటికి మహేంద్రగిరికి చేరవలె. కావున నా గమనమును నిరోధింపకుము. నేను ఆర్జించిన పుణ్యలోకములు పెక్కు కలవు. వానిని ఆ బాణమునకు లక్ష్యమొనరింపుము ఇంక విలంబము వలదు. ఇదిగో నీ విక్రమమును వీక్షించుటకు దేవతలును వచ్చియున్నారు. బాణమును వదలుము ఆ పుణ్యలోకములు దగ్ధములగుటఁ జూచి నేనును సెలవు తీసికొందును."

10) రాముని బాణమున భార్గవుని పుణ్యలోకములు భస్మమయ్యెను. వెంటనే భార్గవుఁడు శ్రీరామునకు విష్ణుదేవుఁడే అనుభావముతో ప్రదక్షిణ మాచరించి బయలుదేరెను. శ్రీరాముఁడు ఆయనకు ప్రణమిల్లి సాగనంపెను. అటనుండి తిరిగివచ్చుచు భార్గవుఁడు తన పూర్వచరిత్రము నంతయు తలపోయుచు చాల నిర్వేదము నొందెను.

ఆ సమయముననే దైవికముగా అవధూతయైన సంవర్తుఁడు ఎదురుపడెను. ఆ మహాత్ముని యాదేశము ననుసరించి భార్గవుఁడు దత్తాత్రేయు నాశ్రయించి త్రిపురా దేవి నుపాసించెను. తత్ఫలముగా ఆయనకు దేవీ స్వరూపమునుగూర్చి జగత్తును గూర్చి తన్నుగూర్చి పెక్కు సంశయములు కలిగెను. వెంటనే ఆయన మరల గురువు నాశ్రయించి సంశయములను అడిగి తత్త్వమును తెలిసికొని జీవన్ముక్తుఁ డయ్యెను. ఆ గురుశిష్యుల సంవాదమే త్రిపురారహస్యములో జ్ఞానఖండముగా రూపొందినది.

11) ఈ కథలో గమనింపవలసిన యంశములు అనేకములు కలవు. గురు వరేణ్యుఁడైన దత్తాత్రేయు నాశ్రయించి సంవర్తుఁడు అవధూత యయ్యెను; భార్గవ రాముఁడు జీవన్ముక్తుఁ డయ్యెను. మఱి ఆయననే సేవించిన కార్తవీర్యుఁడు అసూయా పరుఁడై బ్రాహ్మణ ధనము నేల హరించెను ? గురువు ఒక్కఁడే యైనను శిష్యుల యధికారములలోని భేదములను బట్టి విద్యలయందును భేదమేర్పడును. కార్తవీర్యుఁడు విరక్తుఁడు కాడు; జిజ్ఞాసువు కూడ కాదు. అతఁడు శక్తి సంపదను పెంపొందించుటకై దత్తాత్రేయు నాశ్రయించి యోగవిద్య నభ్యసించి అణిమాద్యష్ట సిద్ధులను సంపాదించెను. అంతేకాని అతఁడు తత్త్వమునుగూర్చి అడుగలేదు. గురువు బోధింపలేదు, కావున అతఁడు తత్త్వజ్ఞుఁడు కాలేదు. అతఁడు ఐహికమైన యైశ్వర్యమునే అనుభవించుచు సంతోషించుచుండెను. అందువలన ఒక బ్రాహ్మణుఁడు హోమధేనువు వలన తనకన్న అధికమైన యైశ్వర్యము కలవాఁడై ప్రకాశించుచుండుట ఆ మహారాజునకు సహింపరానిదయ్యెను. కావున ఆ ధేనువును హరించుటకు పూనుకొని నాశ మొందెను.

12) కార్తవీర్యుని పుత్రులు జమదగ్నిని సంహరింపఁగా భార్గవుఁడు వారిని వధించుటతో ఆగక క్షత్రియులను ఇరువది యొక్క పర్యాయములు వధించినప్పుడు శమంత పంచకములో తొమ్మిది రక్తపు మడుగు లేర్పడినవి. భార్గవుఁడు కార్తవీర్యుని పుత్రులను మాహిష్మతిలో సంహరించెను. అది నర్మదా నదీతీరమున నున్నది. శమంత పంచకము కురుక్షేత్రములో నున్నది. అనఁగా క్షత్రియులను సంహరింపఁ బూనుకొనినప్పుడు ఆయన పుణ్యక్షేత్రముననే రణరంగమును ఏర్పఱచె నన్నమాట. సంహరింపఁబడిన వారికి ఉత్తమగతులు కలుగవలయునని ఆయన ఇట్లు ఏర్పఱచి యుండును. రక్తము గడ్డకట్టకుండ మడుగులుగా ఏర్పడునా ? ఆ భూమిలోని ధాతువుల గుణము వలన చుట్టునున్న వృక్షమూలికల ప్రభావము వలన అట్లు సంభవించి యుండవచ్చును.

13) తన తండ్రి నొక్కనిని కొందఱు రాజపుత్రులు సంహరించిరని భార్గవుఁడు లక్షల కొలఁది క్షత్రియులను వధించుట తగునా? శ్రీరాముఁడు సైతము దానిని ఆక్షేపింపక పోఁగా అంగీకరించుచున్నాఁడని చెప్పుట గమనింపఁ దగియున్నది. అనఁగా అది ధర్మమే యన్నమాట. తక్షకుఁడు పరీక్షిత్తను ఒక్కనిని వధించినప్పుడు కూడ జనమేజయుఁడు సర్పయాగమును జేసి అసంఖ్యాకములైన పాములను అగ్నికి ఆహుతి గావించెను. ఆ సందర్భమున ఉదంకుఁడు "ప్రల్లదుఁడైన యొక్క కులపాంసను చేసిన దాన దత్కులంబెల్లను దూషితం బగుట యేటి యపూర్వము...... అని జనమేజయునకు బోధించెను. ఇట్లే సీత విషయమునందును తప్పు చేసినవాఁడు రావణుఁ డొక్కఁడే. అయినను శ్రీరాముఁడు రాక్షసకులము నంతను సంహరింపక తప్పలేదు, ఒక కులములో ఒకఁడు తప్పు చేయుచున్నప్పుడు వానిని అదుపులో పెట్టవలసిన బాధ్యత కులమున కంతకును ఉండును. అపరాధి బలవంతుఁడైనచో ధర్మజ్ఞులైనవారు వాని దోషమును నిరసించి తొలఁగి పోవలెను. విభీషణుఁడు అట్లు తొలఁగి వచ్చి రక్షింపఁ బడెను. అట్లే శ్రీరాముఁడును కార్తవీర్యుని యొక్క ఆతని పుత్రులయొక్క దుష్టత్వమును గుర్తించి క్షత్రియాభిమానమును వదలి భార్గవుని కృత్యమును అమోదించెను. మఱి కార్తవీర్యుఁడు ఆతని పుత్రులు గావించిన యకృత్యములను ఆ కాలమున శ్రీరాముని వలె ఒక్క క్షత్రియుఁడైనను ఖండింప లేదు. వారందఱును కులాభిమానమును పురస్కరించుకొని, "ఒక బ్రాహ్మణుఁడు మహారాజులైన క్షత్రియులపై తిరుగఁబడుటయా! ఇది సహింపరాదు" అను భావముతో క్షత్రియ ప్రతిష్ఠను కాపాడవలయునను నుద్దేశముతో శమంతపంచకమునకు సన్నద్ధులై చనిరి. అపరాధిని ఎవరు సమర్థింతురో వారును అపరాధులే అగుదురు. కావుననే భార్గవుఁడు కావించిన క్షత్రియ సంహారమును శ్రీరాముఁడామోదించెను.

14) భార్గవుఁడు నైష్ఠిక బ్రహ్మచారి. అయినను ఆయన పట్టాభిషిక్తుఁడై ప్రజాపాలనము గావించి షోడశ మహారాజులలో ఒకఁడుగా ప్రసిద్ధుఁడయ్యెను. అంతేకాదు ఆయన పెక్కు యజ్ఞములను గావించి భూమి యంతయు కశ్యపాది మహర్షులకు యజ్ఞదక్షిణగా నొసంగెను. మఱి బ్రహ్మచారికి పట్టాభిషేకమునకుఁగాని యజ్ఞములు చేయుటకుఁగాని అధికారమున్నదా? ధర్మపత్నీ సమేతునకే పట్టాభిషేకము చేయుదురు. వానికే యజ్ఞము చేయుటకును అధికారముండును. అట్లయినచో భార్గవునిచే యజ్ఞమును చేయించిన కశ్యపాది మహర్షులకు ధర్మము తెలియదా? శ్రౌతస్మార్త కర్మలయందు యజమానుఁడు పత్నీసమేతుఁడై యుండవలయుననుటకు కర్మసమృద్ధిని చెప్పుటయందే తాత్పర్యము కాని పత్నీ రహితునకు బ్రహ్మచారికి యజ్ఞాధి

కారము లేదని చెప్పుటయందు తాత్పర్యము కాదు. ఆపస్తంబ శ్రౌత సూత్రమున సూ॥ యో వాకశ్చి దవిద్యమానాయామ్.

(ప్రథమప్రశ్నే - వింశఖండే - త్రయోదశసూత్రమ్)

అను సూత్రమును వ్యాఖ్యానించుచు భట్టరుద్ర దత్తుఁడు ఇట్లు నిష్కర్ష గావించెను. "భార్య లేకున్నను ఒకానొకఁడు అగ్నులను సంపాదించుకొనవచ్చును. అటఁగా యజ్ఞ మొనరింపవచ్చును. పయస్సు ఆజ్యము మొదలగు వానివలె యజమానునకు యజ్ఞ కర్మయందు భార్యయు ఒక యంగము మాత్రమే అగును. ఏవేని కొన్ని యంగములు లోపించి నప్పుడు ప్రతినిధి ద్రవ్యములతో యజ్ఞమును కొనసాగింప వలసియే యుండును. అట్లే భార్య లోపించినప్పుడును యజ్ఞాధికారము లోపింపదు. ధర్మవిగ్రహుఁడైన శ్రీరామచంద్రుడు సీత లోకాంతరమునకు చేరినతరువాత కూడ పెక్కు అశ్వమేధములను గావించెను, అంతేకాదు శిష్టులలో శ్రేష్ఠులైన భీష్ముడు కణ్వుఁడు మొదలగువారు యజ్ఞములుచేసినట్లు ప్రసిద్ధముగా నున్నది. వారు బ్రహ్మ చారులు. కావున అపత్నీకునకు యజ్ఞాధికారము లోపింపదు,

కావున పరశురాముఁడు పట్టాభిషిక్తుడగుటలో యజ్ఞములు చేయుటలో ధర్మాతి క్రమణము ఏమియును లేదు.

యజ్ఞములు చేసి భూమియంతయు దానమొనర్చి ప్రశాంతుఁడయి తపస్సు చేసి కొనుచున్న భార్గవుఁడు మరల శ్రీరామునిపై ఏల విజృంభించెను ? ఆయన యజ్ఞ సమృద్ధి కొఱకు కీర్తి కొఱకు భూమి యంతయు దానమొనర్చెనేకాని విరక్తి వలన కాదు. దానము వేఱు విరాగము వేఱు. దాతలందఱును విరక్తులు కారు. మహారా జయ్యును బ్రహ్మచారియగుటచే ఆయనకు రాజభోగానుభవము కలుగలేదు. అందువలన ఆయన ఈ లోకసుఖములను ప్రభుత్వమును వదలుకొన్న తరువాత తపస్సు చేసి ఊర్ధ్వలోకములను సంపాదించెను. అట్లే ఆయనయందు క్షత్రియులపై కోపము కూడ, కట్టెలయిపోవుటచే నివురు గప్పిన నిప్పువలె, సంహరింపదగిన శత్రువీరులు కన్పింప కుండుటచే, నిగూఢముగనుండనే యున్నది. అది నీటిచే నిప్పువలె పూర్తిగా నశింపలేదు. కావుననే శివధనుర్భంగ వార్తవలన అది వెంటనే ప్రజ్వలించెను.

జీవితములో అప్పటివఱకును ఎఱుఁగని పరాజయమును ఆయన శ్రీరామునితోడి సంఘర్షణమున చవిచూడవలసి వచ్చెను, అందువలననే ఆయనకు మొదటిసారిగా నిర్వేదము కలిగినది. కశ్యపుడు ఆర్యావర్తమున ఉండవలదని శాసించి నప్పుడుకూడ ఆయన నిర్వేదము నొందలేదు. తపస్సుచే ఇంతకన్నను మిగుల దివ్యములైన లోకము

అను పెక్కింటిని సంపాదింపఁగల నను నాత్మవిశ్వాసము అప్పుడు పుష్కలముగ నుండెను. కాని ఇప్పటి పరిస్థితి వేఱు. ఎప్పుడులేని నిర్వేద మిప్పుడు ఆయనను పూర్తిగా ఆక్రమించినది. ఇది రెండు విధములు. ఏవి మనకు సుఖసాధనములగునని ఎంతో తాపత్రయపడి సంపాదించుచున్నామో అవి వ్యర్థములని తోఁచుట మొదటిది. సుఖసాధనమునకు ప్రతిబంధకమై విజృంభించుచున్నదానిని జయింపఁ జాలకుంటిని గదా అను దైన్యము రెండవది. దానము చేసిన మఱుక్షణములో ఆయనకు ఈ లోక సామ్రాజ్యము కలవలె చెదరిపోయెను. తపస్సుచే ఆర్జించిన లోకములు చూచుచుండఁ గనే దగ్ధము లయ్యెను. ఇట్టి లోకములను మరల సంపాదించినను ఎప్పటికైనను అవి నశింపక తప్పదు. దీనివలన శాశ్వతమైన సుఖములేదు అను విషయము ఆయనకు అనుభవసిద్ధమయ్యెను. "కర్మచేత సంపాదింపఁబడు లోకములు అశాశ్వతములు. అశాశ్వతములైన వానివలన శాశ్వతమైన సుఖము కలుగదు. ఇట్లు పరీక్షించి తెలిసికొని బ్రాహ్మణుఁడు నిర్వేదమును పొందును. కర్మచేత మోక్షముకలుగదు" అని శ్రుతి చెప్పి నట్లుగా భార్గవుఁడు ఏలోకముల యైశ్వర్యమును ఎంతగా సంపాదించినను దానివలన శాశ్వతమైన సుఖము లేదని దృఢముగా గ్రహించెను.

అంతేకాదు పరాక్రమముచే ఈలోకమును, తపస్సుచే దేవలోకములను జయింపఁ గలిగిన తాను తనయందే విజృంభించుచున్న కోపమును జయింపలేకపోయితి నని ఆయన మొదటిసారి గ్రహించెను. దానికి లోఁబడుట వలననే ఎంతో అనర్థము సంభవించినదని ఆయన గడచిన జీవితమునంతను విమర్శించుకొని గ్రహించి పరితపింప జొచ్చెను. కార్తవీర్యుని సంహరించినప్పుడే బ్రాహ్మణునకు కోపము తగదని, క్షమయే ప్రశస్తమని తండ్రి తనకు బోధించియుండెను. కాని ఆయనయే హతుఁడై నప్పుడు ఆయన కావించిన బోధ క్రోధవేగమున కొట్టుకొనిపోయెను. పాపము సంభవించినచో యజ్ఞములచే పోఁగొట్టుకొనవచ్చును. ఎట్లయినను ఈ క్షత్రియులను నిర్మూలింపవలసినదే" అను తలంపుతో అప్పుడు ఆయన క్రోధమునకు తనపై నిరంకుశమైన యధికారము నొసంగెను. అందువలన బ్రాహ్మణునకు అయోగ్యమైన ప్రాణిహింసను ఎంతో ఆయన కావించెను. యజ్ఞములు అపాపమును పోఁగొట్టగలిగినను క్రోధమును కదిలింపలేక పోయినవి. ఆక్రోధము వలననే, దేవతలు మానవులు ఎంద తో చూచుచుండఁగా, శ్రీరాముని వలన ఆయనకు పరాజయము సంభవించినది. అప్పు డాయనకు తనకు నిజమైన శత్రువు తన కోపమే అని, దానిని జయించుట సులభము కాదని స్పష్టముగా గోచరించెను.

త్రిపురా రహస్య కథలు

గురువులను పరీక్షింప వలెనా ?

శ్రీరాముని శిక్షింపవలయునని వీరావేశముతో బయలుదేరిపోయిన పరశురాముఁడు ఆయన వలన తానే పరాజయమునుపొంది తిరిగి రావలసి వచ్చెను. అప్పుడు ఆయన పరమనిర్వేదమును పొంది పరితపించుచు మార్గమున ఇట్లు చింతింపఁ జొచ్చెను. "ఆహా ! ఏమి నా చిత్త సమ్మోహము ! క్రోధము వలన మోహమను పెద్ద గోతిలో కూలితిని. తపస్సునకు మృత్యువు క్రోధమే. క్రోధము వచ్చినంతనే ఆలోచన దూరముగా తొలఁగిపోవును. క్రుద్ధుఁడైనవాఁడు పిశాచము వలె ఏ నీచ కార్యమునైనను చేయును. అభిమానము క్రోధమునకు మూలము. అభిమానము వలననే నేను క్రోధమను నజగరముచే మ్రింగఁబడితిని."

ఇట్లు చింతించుచు పోవుచున్న పరశురామునకు దారిలో తేజోరాశియైన యొక పురుషుఁడు కన్పించెను. అతఁడు సుందరుఁడయ్యును మలినాంగుఁడై జుట్టు విరఁబోసికొని దిగంబరుఁడై పిచ్చివానివలె నుండెను. దారికి అడ్డముగ మదపుటేనుఁగు వలె నిల్చియున్న యతనిని జూచి పరశురాముఁడు చాల సంశయము నొందెను. "ఎవ డీతఁడు ? మంచి లక్షణములు చెడు లక్షణములు కలిగి విలక్షణమైన వర్తనము కల వాఁడుగా నున్నాఁడు. ఇతఁడు మహాపురుషుఁడా లేక ప్రమత్తుఁడా ? వేషాంతరము నొందియున్న నటునివలె వీనిని నిశ్చయించి గుర్తింప లేకున్నాను. మదించినవాఁడైనచో ఇతఁడు తేజోమయుఁడుగా ఎట్లుండును ? వీనిని పరీక్షింప వలె."

ఇట్లు తలంచి పరశురాముఁడు నవ్వుచు వానిని జూచి "పురుషవరేణ్యా, ఎవరు నీవు ? మహాపురుషుని వలె కన్పించు చున్నావు. నీ యీ స్థితి ఎట్టిదో చెప్పుము" అని పలికెను. ఆమాట విని అతఁడు పెద్దగా మాటిమాటికి నవ్వుచు రొప్పు రొప్పుచు పిచ్చివానివలె వర్తించుచు ఏదో మాటాడుచు పారిపోఁ జొచ్చెను. భార్గవుఁడు అతని వెంట పరువెత్తి పట్టుకొని "ఈతఁడెవరో తెలియుట లేదు. ఇంకను వీనిని పరీక్షించి నా కోరికను తీర్చుకొందును" అని తలంచి అతనిని అనేక విధముల ఆక్షేపింప మొదలు పెట్టెను. ఎంతగా ఆక్షేపించినను ఎంతగా పరిభవించినను అతని స్థితి యందుఁగాని ముఖ వర్ణమునందుఁగాని కొంచెమైనను మార్పు రాలేదు. అప్పుడు

పరశురాముఁడు అతఁడు మహాపురుషుఁడే అని నిశ్చయించుకొని ఆయన పాదముల యందు వ్రాలి ప్రార్థించెను.

ఆయన ప్రసన్నుఁడై భార్గవుని కరుణించి నవ్వుచు ఇట్లనెను. "ఎవరు నీవు అని ప్రశ్నించితివి గదా. వినుము, "నీవు" అను పదము యొక్క అర్థము నీకు తెలిసినచో నీ ప్రశ్న, పిండియైనదానిని నూఱుట వలెఁ (పిష్టపేషణము) వ్యర్థము. ఆ పదము యొక్క అర్థము నీకు తెలియనిచో నీ వాక్కు అర్థము లేనిదగును. ఈ శరీరమును ఉద్దేశించి "నీవు" అను పదమును ప్రయోగించితి నందువేని, ఇందులోనున్న చైతన్యము నీకు గోచరించ లేదన్నమాట. మఱి అన్నమయమైన యీ శరీరము నీకు ప్రత్యక్షముగా కన్పించుచున్నది గదా! ప్రశ్నింప వలసిన సంశయమేమున్నది? కాఁబట్టి నీ ప్రశ్న పేరునకు మాత్రమే సంబంధించుచున్నది, కాని పేరు శరీరముతో పాటు సహజముగ సిద్ధించుట లేదు. అది అనేక విధముల కల్పింపఁబడుచున్నది. జనుల సముదాయములో ఒక పేరు ఒక శరీరమునందే నియమితమై యుండదు. కావున నీవు నన్ను చక్కఁగా ప్రశ్నించినచో సమాధానము చెప్పుదును."

ఆ మాటలకు సమాధానము దొఱకక పరశురామునకు వాక్కుతో పాటు బుద్ధి యొక్క పౌరుషము కూడ స్తంభించెను. అతఁడు సిగ్గుపడి ఆ యోగీశ్వరునకు ప్రణమిల్లి ఇట్లు ప్రార్థించెను. "మహాపురుష! నీవు చెప్పిన దానిని బట్టి ఎట్లు ప్రశ్నింపవలయునో నాకు తెలియుట లేదు. నేను అకల్మషుఁడనై నీకు శిష్యుఁడనై యున్నాను. ఏదో నీవే తెలిసికొని నాకు బోధింపుము." అప్పుడాతఁడు మధురములైన మాటతో తన వృత్తాంతమును చెప్ప నారంభించెను. "భార్గవా, నేను అంగిరసుఁడను, బృహస్పతికి తమ్ముఁడను. నన్ను సంవర్తుఁ డందురు. నా స్థితిని చెప్పెదను. శ్రద్ధతో వినుము. పూర్వము మా యన్నతో నాకు విద్వేషము కలిగెను. దానిచేత నాకు నిర్వేదము పుట్టి గురువైన దత్తాత్రేయునిచే చక్కఁగా బోధింపఁబడి ఈ స్థితిని పొందితిని. 'ఆత్మయే అఖిలము; ఇది యంతయు దాని విలాసము" అని తలంచి శంకారహితుఁడనై అభయమైన మార్గము నాశ్రయించి, దారముచేత కదలింపఁబడు బొమ్మవలె సంచరించు చున్నాను."

అది విని రాముఁడు అంజలించి, "మహాత్మా! సంసార భయపీడితుఁడును దీనుఁడను అయిన నన్ను అనుగ్రహించి నిర్భయము శుభము నైన మార్గమునందు ప్రవేశ పెట్టుము." అని ప్రార్థించెను. దయార్ద్ర హృదయుఁడైన యా ముని మరల

నిట్లనెను. "వత్సా! సర్వార్థ సంగ్రహమైన సారమును చెప్పెదను. వినుము. దొంగలు ప్రబలముగా నున్న మార్గమును ఒకానొక్కఁడు దైవమోహితుఁడై నిర్భయమైన దారి అనుకొని ముందుకు పోవుచున్నట్లు నీవు నడచుచున్న మార్గము కూడ మిగుల అనర్థదాయకము, భయంకరము. అజ్ఞానము వలన దొంగలున్న మార్గమున ప్రవేశించినవాఁడు అడుగడుగున భయపడుచు కష్టపడుచు క్షేమము కలుగుననునాశతో ముందుకు పోవుట యెట్టిదో సంసార మార్గమున వర్తించుచుండుటయు అట్టిదే. మార్గము నెఱింగిన యొకానొక మహనీయునిచే బోధింపఁబడి దొంగలున్న మార్గమును వదలి మంచిమార్గమున పయనించువాఁడు దుష్ట మార్గమున పోవుచున్నవారిని జూచి నవ్వుకొనుచుండును. అట్లే గురువు బోధించిన మంచి మార్గమునందున్న నేను కుత్సితములైన యితర మార్గములలో పోవుచున్నవారిని చూచి నవ్వుకొనుచు ఆనందముతో ఎల్లయెడల చరించుచున్నాను. సంసార మార్గము చేరవలసిన గమ్యమునకు విరుద్ధము విపత్కరము. దానియందు నిరంతరము క్లేశములను పొందుచున్నను జనులు మోహవశులై తెలిసికొనలేకున్నారు. పరంపరగా కష్టములు వచ్చి పడుచున్నను ఎప్పటికైనను సుఖము కలుగు నను బుద్ధితో దానినే నమ్మియుండువారికి మావంటివారు సేవించుచున్న యీ మార్గము దుర్లభము. కావున సంసారము సరియైన మార్గము కాదని తెలిసికొని అందు విరక్తుఁడవై గురువు నాశ్రయించి, ఆయన చెప్పిన పద్ధతిలో స్వాత్మ శక్తియైన త్రిపురా మహేశ్వరిని ఆరాధించి ఆమె యొక్క కృపను పొందుము. ఆమె యనుగ్రహము వలన "నా యందున్న యాత్మయే సకల పదార్థములయందును సమముగా నున్నది, దాని శక్తియందే ఇతరమైన జగత్తు అంతయును ఆభాస మాత్రముగ నున్నది అని గ్రహింపుము. అప్పుడు సంశయరహితుఁడవై నిర్భయుఁడవై నిశ్చలుఁడవై నా వలెనే జగద్గురుత్వమునుపొంది యథేచ్ఛగా విహరింతువు. తనచే గుర్తింపఁబడుచున్న తన శరీరము, గుర్తించుచున్న తాను కానని, తానే సకల పదార్థములయందు ఉన్నానని, అఖిల పదార్థములు తనయందే ఉన్నవని తెలిసికొని ఎల్లప్పుడు జ్ఞాన సింహాసనస్థుఁడై ఎల్లయెడలచరించు వానికి ఈ సంసారమునందు కర్తవ్యమే గోచరింపదు. ఈ స్థితి నందుకొనుటకు సంసారము నందు మాటిమాటికి దోషమును గుర్తించుచుండుటయే మొదటి మెట్టు. దాని వలన సంసారము నందు వైరాగ్యము కలుగును, దానివలన సన్మార్గమున ప్రవేశించుట సంభవించును. నాచేత సంక్షేపముగా చెప్పఁబడిన యీ సారమును ఎల్లప్పు

డును అభ్యసించువాఁడు అచిరకాలముననే పరమపదమును చేర్చునట్టి శుభ మార్గమున ప్రవేశింపఁ గలఁడు".

ఈ ప్రసంగములోని విషయము అతీంద్రియమై ఆలోచించుటకు కూడ ఆలవి కాకుండుటచే పరశురాముఁడు కలఁత నొందిన మనస్సుతో మరల ఇట్లు పలికెను. "మహాత్మా ! మీరు చెప్పినది సారమహితముగనే తోఁచుచున్నది. కాని అది చాల గంభీరమగుటవలన, మీరు చాల సంక్షేపముగ చెప్పుట వలన నాకు చక్కఁగా తెలియ లేదు. కావున సందేహములు కలుగుచున్నవి. కావున నన్ను కరుణించి ఆ విష యము నాకు ఎట్లు చక్కఁగా తెలియునో అట్లు వివరించి బోధింపుము. నీవు సర్వజ్ఞుఁడవు. శరణాగతుఁడనైన నన్ను రక్షింపుము".

అంత సంవర్తుఁడు కొంత సేపు అంతర్ముఖుఁడై యుండి భార్గవుని యొక్క భవి ష్యత్తు నంతను తెలిసికొని మధురముగా నిట్లనెను, "రామా ! వినుము. ఈ మార్గము ఎవరికైనను సులభముగా గోచరించునది కాదు. ఇది చాల సూక్ష్మమైన విషయము. అందువలన కొండ పైకి ఎక్కుట వలె, సంసారము నుండి పైకిపోవు నీమార్గమును గ్రహించుట మలిన చిత్తులకు దుర్ఘటము. ఇది తెలిసికొనుటకు సులభముకానిదగుట వలననే చెప్పుటకును సులభము కాదు. ఇది ఎట్టి లోక పరిజ్ఞానమునకు అందనిది యగుటచే దుర్లభమని చెప్పఁబడు చున్నది. ఇది త్రిపురాదేవి యొక్క సేవ వలన తప్ప వేఱొక విధమున లభింపదు. ఆ దేవి యొక్క సేవా భాగ్యము కూడ గురువ ర్యుని కృపవలన తప్ప మఱియొక విధమున లభింపదు, సత్సంగమే అందులకు హేతువు. సకల శుభములకును సత్సంగమే మూలము. కావున గురునాథుఁడైన దత్తా త్రేయుని యొద్దకు పొమ్ము, ఆయనను ఆరాధించి సంతోషపెట్టి త్వరలోనే వాంఛిత మును పొందఁగలవు. రాత్రియందు చీకటిలో త్రోవ తప్పిన వాఁడు సూర్యుని వలన తప్ప ఎట్లు మరల సరియైన త్రోవకు రాలేఁడో, అట్లే ఎవ్వఁడైనను గురుసేవవలన తప్ప సుఖమును పొందఁజాలఁడు. నేత్రరోగికి అంజనము నొసంగు వైద్యుని వలె సంసార రోగికి గురువు తప్ప వేఱొక గతిలేదు. సాక్షాత్తుగా సదాశివుఁడే శిష్యులను అనుగ్రహించుటకై గురువుగా మనుష్య రూపమును పొంది ఎల్లప్పుడును పర్యటించు చుండును. ధనము కీర్తి మొదలగువానిని సమృద్ధిగా పొందియున్నను మూడులోకము లలో ఎవ్వఁడయినను గురుదేవుని పాదాబ్జములను ఆశ్రయింపక శ్రేయస్సును ఎట్లు పొందఁగలఁడు ? కావున నీవు ఇచ్చట నుండియే వెంటనే గురువు నొద్దకుపొమ్ము.

ఆయనను కైతవములేని చిత్తముతో దృఢమైన భక్తితో ఆరాధింపుము. గురువు ప్రసన్నుఁడయినచో మూడులోకములందును దుర్లభ మేముండును ? ఆయన ఇప్పుడు గంధమాదన శైలమున సిద్ధయోగులచే సేవింపఁబడుచు ఆశ్రమమునం దున్నాఁడు. నీకు శుభమగును గాక ! నేను పోవుచున్నాను."

అంతట పరశురాముఁడు చూచుచుండఁగనే ఆయన ఈశాన్యముగ బయలుదేరి ఆకాశ మార్గమునందు పోవుచు, గాలిచే తఱుమఁ బడుచున్న మేఘ పటలము వలె, నిమేష మాత్రమున అగోచరుండయ్యెను, వెంటనే భార్గవుఁడును సంవర్తుని మాటల వలన కలిగిన కుతూహలముతో త్వరాన్వితుఁడయి దత్త గురుని యొద్దకు బయలు దేరెను.

